Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 291 విశాఖపట్నం, 6 సెప్టెంబరు 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## విద్యార్థుల్లో ఆలోచన, ప్రశ్నించేతత్వం రావాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఉపాధ్యాయ వృత్తిలో చేరినప్పటి నుంచి సమాజంలో చాలా మార్పులు వచ్చాయని, మారే కాలంతో పాటు ఉపాధ్యాయుల్లో మార్పులు రావాలని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ ఉపాధ్యాయుల నుద్దేశించి పేర్కొన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా స్థాయి గురుపూజోత్సవం వేడుకలు వెంకోజీ పాలెం వద్ద గల సిఎంఆర్ ఫంక్షన్ హాలులో గురువారం ఉదయం విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి విగ్రహానికి శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తో కలిసి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశావ్యాప్తంగా 60శాతం మంది 30 ఏళ్లలోపు గల యువకు లేనని అన్నారు. అయితే వస్తున్న యువతలో నైపుణ్యం కొరవడుతుందని, అందువలన విద్యా నైపుణ్య ప్రమాణాలు పెంచేలా దృష్టి సారించాలన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతుందని, గత ఐదేళ్లలో 10 లక్షల మంది విద్యార్థులు తగ్గినట్లు గుర్తుచేశారు. మంచి విద్యాబోధన ఉంటే విద్యార్థులు పెరుగుతారని, అలాగే మంచి ఉపాధ్యాయులు విద్యార్థులకు జీవితాంతం గుర్తుండి పోతారని తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలు అందుకుంటున్న 82 మంది మిగిలిన టీచర్లకు స్ఫూర్తి కావాలని పిలుపునిచ్చారు. విద్యావ్యవస్థలో మార్పులు తెచ్చి నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆలోచన అని, ఆ దిశగా కృషి చేస్తామని అన్నారు. అలోచించే తత్వం, ప్రశ్నించేతత్వం వచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. త్వరలో తన పరిధిలోని పాఠశాలలను సందర్శిస్తానని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఎంపీ కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలకు ఎంఎల్ఏ, కలెక్టర్ లతో కలిసి జ్ఞాపిక, ప్రశంసా పత్రం, దుస్సాలువతో ఘనంగా సత్కరించి గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు.

నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ దేశానికి మంచి విద్యార్థులను అందించేందుకు ఉపాధ్యాయులు కీలక పాత్ర వహిస్తారని చెప్పారు. రాష్ట్ర పతిగా, ఉప రాష్ట్రపతిగా పనిచేసి ఉపాధ్యాయులకు ఒక గుర్తింపును తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి అని కొనియాడారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కలెక్టర్, డాక్టర్, ఇంజినీర్ గా ఎదగాలంటే ఉపాధ్యాయుల శిక్షణ అవసరమని గుర్తుచేశారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దగలిగేది ఒక్క ఉపాధ్యాయులు మాత్రమేనని తేల్చిచెప్పారు. అటువంటి టీచర్లను ఘనంగా సత్కరించడం ఆనంద దాయకమని ఆమె పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి ఉన్నత మైనదని తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరచిన 82 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారాలను అందుకోబోతున్నారని అన్నారు. వీరంతా మిగిలిన ఉపాధ్యాయులకు స్ఫూర్తి దాయకం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఉపాధ్యాయుడు మెరుగైన సేవలు అందించి అందరికీ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వికసిత్ భారత్ ఏ2047 నాటికి మన దేశం ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలంటే విద్యార్థులే కీలకమని తెలిపారు. ఇందుకు నాణ్యమైన విద్య అవసరమని, ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి ఒక వజ్రంలా తయారుకావాలని, అందుకు తగిన విద్యను అందించాలని కలెక్టర్ కోరారు. ఇంజినీరింగ్, మెడికల్ కళాశాలల్లో విశాఖ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులే ఉండాలని పేర్కొన్నారు. మన ప్రభుత్వ పాఠశాలల

(మిగతా 2లో)

## ఉక్రెయిన్‌తో మధ్యవర్తిత్వంపై పుతిన్ స్పందన



దాదాపు రెండున్నరేళ్లుగా ఎడతెరిపిలేని దాడులతో ఉక్రెయిన్‌ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న రష్యా తాజాగా శాంతి చర్చల ప్రస్తావన తెచ్చింది.కీవ్‌తో చర్చలకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత్, చైనా, బ్రెజిల్ దేశాలు మాస్కో-కీవ్ మధ్య శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహించగలవని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఓ ఆంగ్ల వార్తా సంస్థ వెల్లడించింది. ఇప్పటికే యుద్ధం మొదలైన తొలి వారంలోనే తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో కుదిరిన ప్రాథమిక ఒప్పందాన్ని ఉక్రెయిన్ అమల్లోకి తేలేదని ఆయన విమర్శించారు. ఆ ఒప్పందం ఆధారంగానే భవిష్యత్తులో శాంతి చర్చలు జరుగుతాయని పేర్కొన్నారు.

వ్లాదివాస్తోక్‌లో జరుగుతున్న ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సు సందర్భంగా పుతిన్ ఓ ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం వెల్లడించారు. తాము ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధంగానే ఉన్నమన్నారు. తాము ఎన్నడూ వాటిని తిరస్కరించలేదని గుర్తుచేశారు. అసంబద్ధ డిమాండ్ల ఆధారంగా వీటిని చేపట్టలేమని పుతిన్ చెప్పారు. "ఇస్తాంబుల్‌లో జరిగిన చర్చల్లో ఉక్రెయిన్ అధ్యక్షుడి ప్రతినిధుల బృందం ఒప్పందంపై సంతకం చేసింది. అంటే ఆ షరతులపై ఉక్రెయిన్ సంతృప్తిగా ఉన్నట్లే లెక్క. అమెరికా, ఐరోపాల ఒత్తిడి కారణంగానే ఇది అమల్లోకి రాలేదు. రష్యాను వ్యూహాత్మకంగా ఓడించాలని కొన్ని ఐరోపాదేశాలు కలగంటున్నాయి' అని పుతిన్ వివరించారు.

మరోవైపు క్రెమ్లిన్‌లో పుతిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ శాంతి ప్రక్రియలో భారత్ కీలకమని పేర్కొన్నారు. ఆయన ఈస్టర్న్ ఎకనామిక్ ఫోరం వద్ద ఓ పత్రికప్రతినిధితో మాట్లాడుతూ భారత ప్రధాని మోదీ-పుతిన్ మధ్య నిర్మాణాత్మక, స్నేహపూర్వక సంబంధాలున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రధాన భాగస్వాములతో నేరుగా మాట్లాడే అవకాశం ఉందన్నారు. ఇక మోదీకి మాస్కో, కీవ్, వాషింగ్టన్‌తో ఉన్నాయని.. దిల్లీ ఈ సౌలభ్యాన్ని వినియోగించుకొని శాంతికి బాటలు వేయవచ్చన్నారు.

మరోవైపు ఈ యుద్ధంలో తమ వైఖరిని కూడా క్రెమ్లిన్ తేల్చిచెప్పింది. ఉక్రెయిన్‌లో తన లక్ష్యాలు సాధించేంత వరకు రష్యా సైనిక చర్యను కొనసాగిస్తుందని పెస్కోవ్ పేర్కొన్నారు. అమెరికా, ఐరోపా దేశాలకు దౌత్య పరిష్కారంలో ఆసక్తి లేదని విమర్శించారు. విదేశీ సైనిక నిపుణులు ఉక్రెయిన్‌లో చేపట్టిన యుద్ధ శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని ఆరోపించారు.

అమెరికా

(మిగతా 2లో)

## బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



అమరావతి: విజయవాడలో వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పరిశీలించారు. ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు. అనంతరం వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్‌లను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్.. కేంద్ర మంత్రికి వివరించారు.

ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించనున్నారు.

(మిగతా 2లో)

## వరద బాధిత కుటుంబాలకు నేడు నిత్యావసర వస్తువుల పంపిణీ

**విజయవాడ:** విజయవాడలో వరద ముంపునకు గురైన బాధితులందరికీ పౌర సరఫరాలు,మార్కెటింగ్ శాఖల ద్వారా శుక్రవారం ఉదయం వివిధ నిత్యావసర సరుకుల పంపిణీ ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. గురువారం విజయవాడ కలెక్టరేట్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో ఎన్నో వరదలను చూశామని కాని ఈసారి వరదలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. అయితే బాధితులను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అధికార యంత్రాంగం అహర్నిశలు పని చేసి సహాయ చర్యలు కొనసాగించడం జరుగు తోందని మంత్రి మనో హర్ పేర్కొన్నారు.



శుక్రవారం ఉదయం 10 గం.ల నుండి విజయవాడలోని 179 వార్డు,3 గ్రామ సచివాలయాల పరిధిలో వరద బాధితులకు 25 కిలోల బియ్యం,కిలో కందిపప్పు, లీటరు వంట నూనె,కిలో పంచదార,2 కిలోల ఉల్లి పాయలు,2 కిలోల బంగాళా దుంపలను రెండు బ్యాగులుగా చేసి పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి మనోహర్ వెల్లడించారు.ముందుగా ఎక్కువ ముంపునకు గురైన ప్రాంతాల్లో పంపిణీని చేపట్టి మిగతా ప్రభావిత ప్రాంతాల్లో పంపిణీ జరుగుతుందని తెలిపారు.ఇపాస్ మిషన్లో లబ్దిదారుల వివరాలను నమోదు చేసి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు.ఒక్క రోజులోనే నిత్యావసర సరుకుల పంపిణీని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

ఇప్పటికే సుమారు 2 లక్షల మంది బాధితులను గుర్తించడం జరిగిందని మంత్రి మనోహర్ వెల్లడించారు.వరద ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందించడం జరుగుతుందని చెప్పారు. రేషన్ కార్డులు లేని వారికి ఆధార్ కార్డు నమోదు ద్వారా పంపిణీ చేస్తామని అన్నారు.

శుక్రవారం విజయవాడలో 12 ప్రాంతాల్లో గ్యాస్ సర్వీసు కేంద్రాలు ఏర్పాటు..

వరదలకు దెబ్బతిన్న బాధితులకు గ్యాస్ స్టవ్

(మిగతా 2లో)

## ఇంజనీరింగ్ కన్సల్టెన్సీపై విపిటి, మెకాన్ మధ్య ఒప్పందం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం పోర్టు అథారిటీలో మౌలిక వసతుల అభివృద్ధి కోసం సాంకేతిక సహాకారం అందించేందుకు, ఇంజనీరింగ్ కన్సల్టేన్సీ సేవలు అందించేందుకు మేకాన్ లిమిటెడ్ తో విశాఖపట్నం పోర్టు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం మెకాన్ సంస్థ తన ఇంజనీరింగ్ కన్సల్టేన్సీ సేవలను పోర్టుకు అందించనుంది. గురువారం పోర్టు పరిపాలనా భవనంలోని మంతన్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో పోర్టు చైర్ పర్సన్ డా ఎం అంగముత్తు సమక్షంలో పోర్టు మరియు మెకాన్ లిమిటెడ్ ప్రతినిధులు అంగీకార పత్రాలపై సంతకాలు చేశారు.

ఒప్పందంలో భాగంగా మెకాన్ సంస్థ పోర్ట్ లో మౌలిక వసతులు మరింత మెరుగుపరచడం,

(మిగతా 2లో)

## విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో జీవీఎంసీ సహాయక చర్యలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖ నగరపాలక సంస్థ అధికారులు, ఉద్యోగులు ,పారిశుద్ధ్య కార్మికులు విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను శరవేగంగా సాగిస్తున్నారని , జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

విజయవాడ 64వ వార్డులో వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు , మంచినీరు పంపిణీ కార్యక్రమం నిర్వహణను రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్ రెడ్డి స్వయంగా పరిశీలించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి ఉత్తర్వులు మేరకు విజయవాడ 64 వార్డులో గల కుందావారి కండ్రిక, ఎన్.ఎస్.సి బోస్ నగర్, బి.వి. సుబ్బారెడ్డి స్కూల్ ఏరియా, ప్రజాశక్తి నగర్, విద్యాసాగర్ ఎన్జీవోస్ కాలనీ,



ఎంఐజి యూ డి ఏ కాలనీ లలో పారిశుధ్య పనులను, వరదల్లో చిక్కుకున్న ప్రజలకు ఆహార ప్యాకెట్లు, మంచినీటి బాటిల్స్ ను జీవీఎంసీ ఉద్యోగులతో పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జీవీఎంసీ కమిషనర్ తెలిపారు. జీవీఎంసీ అధికారులు,ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు విజయవాడలో గల 20వ వార్డు నుండి 64వ వార్డు వరకు పలుచోట్ల పారిశుద్ధ్య పనులు నిర్వహణ, ప్రజలకు అందించే సహాయక చర్యలలో నిమగ్నమై ఉన్నారని, తనతో పాటు చైల్డ్ వెల్ఫేర్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి కూడా వరద ముంపు ప్రాంతాల్లో ఆహార పొట్లాలు, మంచినీరు పంపిణీ , పారి శుధ్య నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్నారని కమిషనర్ తెలిపారు.

## పి.ఆర్.ఎస్.ఐ చే మట్టి గణపతి బొమ్మల పంపిణీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ నగరంలో ప్రజలందరూ పర్యావరణహితంగా మట్టి గణపతి ప్రతిమలతో వినాయక చవితి పర్వదినాన్ని ఆనందంగా కుటుంబంతో జరుపుకోవాలని పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ మరియు హెచ్పిసిఎల్ పిఆర్వో ఎం. కాళీ వరాహ లక్ష్మీనరసింహం పేర్కొన్నారు. గురువారం ఆయన పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు రోటరీ విశాఖ పోర్ట్ సిటీ ఆధ్వర్యంలో గణపతి మట్టి బొమ్మలను ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో ప్రజలకు 1200 మట్టి గణపతి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ చైర్మన్ కాళీ మాట్లాడుతూ ప్రతి ఏడాది పిఆర్ఎస్ఐ ,రోటరీ పోర్ట్ సిటీ తరపున ఉచితంగా వినాయక మట్టి బొమ్మల ప్రతిమలను




పర్యావరణహితంగా ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకునేందుకు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా 1200 మట్టి బొమ్మలను పర్యావరణహితంగా ప్రజలు వినాయక చవితి పర్వదినాన్ని జరుపుకోవాలని అలాగే ప్లాస్టిక్ ను విడనాడి వస్త్ర,నార సంచులను వినియోగించేలా అవగాహనకై మట్టి వినాయక ప్రతిమలతో పాటు హెచ్పిసెల్ సామాజిక సహకారంతో వస్త్ర సంచులను కూడా ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ విశాఖపట్నం చాప్టర్ సెక్రటరీ గోవిందరావు, ప్రతినిధులు ఎన్.నాగేశ్వరరావు, నరసింహం, దివాకర్ ఎన్.సాంబశివరావు, రాజశేఖర్, కే రఘు. రోటరీ క్లబ్ విశాఖ పోర్టు సిటీ ప్రెసిడెంట్ కె వెంకటరమణ, రోటరీ ప్రతినిధులు ఎన్ఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

## విద్యార్థుల్లో ఆలోచన, ప్రశ్నించేతత్వం రావాలి

విద్యార్థులు విదేశాల్లో కూడా విద్యను అభ్యశించాలని అన్నారు. గంజాయి మత్తులో యువత ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దాన్ని అరికట్టాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పాఠశాల లోపల, వెలుపల ప్రతి విద్యార్థి నడవడికలను ఉపాధ్యాయులు గమనించి, సక్రమమైన మార్గంలో విద్యార్థులు నడుచుకునేలా తీర్చిదిద్దాలని కోరారు. ప్రతి విద్యార్థి మంచిగా విద్యను అభ్యశించాలంటే పోషకాహారం అవసరమని, కాబట్టి ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని స్పష్టం చేశారు.

శాసనమండలి సభ్యులు డా. వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ ఏ రంగంలోనైనా అభ్యర్థులు రాణించాలంటే అది కేవలం ఉపాధ్యాయులు అందించిన విద్య ద్వారానే సాధ్యమని అన్నారు. సమాజంలో యువత పెడద్రోవపట్టకుండా చూసేది ఉపాధ్యాయులేనని తెలిపారు. ప్రపంచంలో తన కంటే ఉన్నత స్థానంలోనున్న శిష్యులు చూసి గర్వపడేది ఒక్క టీచర్లు మాత్రమేనని తేల్చిచెప్పారు. పిల్లలను సరైన మార్గంలో నడిపించి ఉపాధ్యాయుల స్థాయిని మరింత పెంచాలని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీతలను కోరారు.

విశాఖ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ 1931సం.రం నుంచి 1936 వరకు ఆంధ్రా యూనివర్సిటీలో వైస్ ఛాన్సలర్ గా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ పనిచేశారని, ఇది జిల్లాకు ఎంతో గర్వకారణమని అన్నారు. ఒక ఉపాధ్యాయుడు దేశానికి రాష్ట్రపతిగా సేవలు అందించడం ప్రతి ఉపాధ్యాయుడు గర్వపడాల్సిన తరుణమిదని గుర్తుచేశారు. విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి

సక్రమమైన మార్గంలో నడిపించేది తల్లితండ్రుల తరువాత ఉపాధ్యాయుడు మాత్రమేనని తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ అవసరమని, ఆ క్రమశిక్షణ ఉపాధ్యాయుల వలనే వస్తుందని ఆయన అభిప్రాయ పడ్డారు. ప్రతి విద్యార్థి సక్రమమైన మార్గంలో నడిచి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నిత్యం తపన పడతారని కొనియాడారు. విద్యకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ ప్రైవేట్ పాఠశాలల కంటే మిన్నగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యా విధానంలో మార్పులు తెచ్చి విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ వైఫల్యం వలన ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య 45 లక్షల నుంచి 35 లక్షలకు తగ్గిందని అన్నారు. మరలా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.

జిల్లా విద్యాశాఖాధికారి ఎల్. చంద్రకళ మాట్లాడుతూ సర్వేపల్లి చేసిన కృషిని ఆమె వివరించారు.

ఈ వేడుకలలో మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి, సమగ్ర శిక్ష ఏపీసీ బి.శ్రీనివాస రావు, ఇతర జిల్లా అధికారులు, ఉత్తమ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌తో మధ్యవర్తిత్వం ఆ మూడు దేశాలు చేయగలవు : ప్రకటించిన పుతిన్

ఎన్నికలపై పెస్కోవ్ మాట్లాడుతూ ట్రంప్‌తో పోలిస్తే కమలాహారిస్‌ను అంచనావేయడం తేలికని పేర్కొన్నారు. ఇక ఉక్రెయిన్ మంత్రి వర్గంలో జరుగుతున్న మార్పులను జాగ్రత్తగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇవేవీ శాంతి చర్చలపై పెద్దగా ప్రభావం చూపించవని అభిప్రాయపడ్డారు.

## బుడమేరు గండ్లను పరిశీలించిన కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టరీ ప్రాంతాన్ని ఎన్డీఆర్ఎఫ్ బోట్‌లో వెళ్లి పరిశీలించనున్నారు. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుకుని వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను కేంద్ర మంత్రి తిలకించనున్నారు. గన్నవరం విమానాశ్రయంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు, ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే సుజనాచౌదరి తదితరులు కేంద్రమంత్రికి స్వాగతం పలికారు.

## వరద బాధిత కుటుంబాలకు నేడు నిత్యావసర వస్తువుల పంపిణీ ప్రారంభం

మరమ్మత్తుకు సంబంధించిన ఉచిత సేవలు అందించేందుకు బిపిసిఎల్, హెచ్పిసిఎల్, ఐఓసి కంపెనీల ఆధ్వర్యంలో 12 ప్రాంతాల్లో ఉచిత సర్వీస్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చాయని మంత్రి మనోహర్ చెప్పారు.

## ఇంజనీరింగ్ కన్సల్టెనీ పై విశాఖపట్నం పోర్టు : మెకాన్ లిమిటెడ్ ల మధ్య ఒప్పందం

బొగ్గు, ఖనిజాలు , ఇతర సరుకులను మరియు వాటి నిర్వహణ వ్యవస్థలను సమర్థంగా నిర్వహించడానికి అనువైన పరిస్థితులను కల్పించే పనులను చేపడుతుంది. రాపిడ్ లోడింగ్ సిస్టమ్‌లు, రైల్వే సైడింగ్‌లు, మలిన జలాల శుద్ధి ప్లాంట్లు, ఎలక్ట్రికల్ సిస్టమ్‌లు, ఆటోమేషన్ మరియు విద్యుత్ పంపిణీ వంటి ప్రాజెక్టులకు సాంకేతిక సేవలను అందించనుంది.

పోర్టులో ఉన్న అవకాశాలు మరియు సవివరమైన ప్రాజెక్ట్ రిపోర్ట్‌లు, పర్యావరణ ప్రభావ అంచనాలు, డిజైన్ మరియు ఇంజనీరింగ్ , ప్రొక్యూర్మెంట్ సహాయం, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, తనిఖీ సేవలు మరియు స్వతంత్ర ఇంజనీరింగ్ నైపుణ్యాలను, కేసుల ప్రాతిపదికన అందించనుంది.

ఈ కార్యక్రమానికి పోర్టు మరియు మెకాన్ సంస్థలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

పోర్టు కార్యదర్శి శ్రీ టి వేణు గోపాల్ ఈ వివరాలను మీడియాకు అందజేశారు.

## మీషో ఈ పండుగ సీజన్‌లో ది8.5 లక్షల సీజనల్ ఉద్యోగ అవకాశాలను ప్రారంభించింది, గత సంవత్సరం కంటే 70% పెరుగుదల

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పండుగ సీజన్‌కు ముందు, భారతదేశంలోని ఏకైక నిజమైన ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో తన విక్రేత మరియు లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లో ది 8.5 లక్షల కాలానుగుణ ఉద్యోగ అవకాశాలను ప్రారంభించినట్లు ప్రకటించింది, వీటిలో 60% కంటే ఎక్కువ ఉన్నాయి. టైర్ 3 మరియు టైర్ 4 ప్రాంతాలు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే కాలానుగుణ ఉద్యోగాలలో 70% పెరుగుదలను సూచిస్తుంది.

ఈ సంవత్సరం, మీషో అమ్మకందారులు పండుగ సీజన్‌లో వారి అవసరాలలో భాగంగా 5 లక్షల మంది సీజనల్ కార్మికులను నియమించుకున్నారు. సార్టింగ్, తయారీ మరియు ప్యాకేజింగ్‌తో సహా వివిధ సామర్థ్యాలలో వారిని సన్నద్ధం చేయడానికి వారు చిన్న మరియు సమగ్రమైన శిక్షణా సెషన్‌లను అందజేస్తున్నారు. అంతేకాకుండా, విక్రేతలు కొత్త ఉత్పత్తులను పరిచయం చేయడం మరియు కొత్త వర్గాల్లోకి ప్రవేశించడం, పండుగల సేకరణలను నిర్వహించడం మరియు పెరిగిన కస్టమర్ డిమాండ్‌లను నెరవేర్చడానికి ఇన్వెంటరీ తనిఖీలను నిర్వహించడం వంటి అదనపు సన్నాహాలు కూడా చేపట్టారు.

దేశంలోని లోతైన మూలల్లోని వినియోగదారులకు సేవలందించాలనే దాని నిబద్ధతతో, మీషో ఢిల్లీవెరీ, ఈకామ్ ఎక్స్‌ప్రెస్, షాడోఫాక్స్ మరియు ఎక్స్‌ప్రెస్‌బీస్‌తో సహా ప్రముఖ థర్డ్-పార్టీ లాజిస్టిక్స్ ప్రొవైడర్‌లతో కలిసి పని చేస్తూనే ఉంది. వాల్మోతో పాటు ఈ లాజిస్టిక్స్ భాగస్వామ్యాలు ది3.5 లక్షల కాలానుగుణ ఉద్యోగ అవకాశాలను సృష్టించడంలో సహాయపడ్డాయి. పాత్రలు ఎక్కువగా మొదటి-మైలు, మధ్య-మైలు మరియు డెలివరీ అసోసియేట్‌లను కలిగి ఉంటాయి,

## అనకాపల్లి జిల్లాలో ఘనంగా ప్రారంభమైన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి ఎంపీ క్యాంపు కార్యాలయం లో బిజెపి జిల్లా స్థాయి సంస్థగత సభత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ద్వారంపూడి పరమేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ప్రతి ఆరేళ్లకొకసారి నిర్వహించే బిజెపి సభ్యత్వ డ్రైవ్‌లో, ఇప్పటికే ఉన్న సభ్యత్వాలు పునరుద్ధరించబడతాయి అని కొత్త సభ్యులు సులభంగా సభ్యత్వ నమోదు పొందవచ్చునని తెలిపారు.

పార్టీ శ్రేణులు అందరూ సభ్యత్వ నమోదు డ్రైవ్‌ను కేవలం సంఖ్యాపరంగా కాకుండా కుటుంబపరమైన బలమైన సైద్ధాంతిక పార్టీ భావజాలవ్యక్తపరిచేలాగా ఉండేలా దేశముందు పార్టీ తరువాత వ్యక్తిగతంగా చివర అనే భావంతో బలమైన సైనికుల్ని తయారు చేసుకునే బాధ్యత మనందరి మీద ఉందని గుర్తు చేశారు.భారతీయ జనసంఘ్ కాలంలో పార్టీ ప్రారంభ రోజులను "భారతీయ జనసంఘ్ కాలంలో అనకాపల్లి జిల్లా నుంచి ఉన్న పార్టీ కార్యకర్తలను అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి,ఉత్తరాంధ్ర సభ్యత్వ జోనల్ ఇన్చార్జ్ కేతినేని సురేంద్రమోహన్ మాట్లాడుతూ మోడీ సభ్యత్వం పునరుద్ధరించిన తర్వాత ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ఎప్పటికీ 100 సభ్యత్వాలు పూర్తిచేసిన కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తరాంధ్రలోనే అనకాపల్లి జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు భారతీయ జనతా పార్టీకి ఉంది అని సభ్యత్వ నమోదులో ఉత్తరాంధ్రలో అనకాపల్లి జిల్లా మొదటి స్థానంలో ఉండాలని నాయకులకు పార్టీ కార్యకర్తలకు సూచించారు.ప్రత్యేకించి 18-25 ఏళ్ల వయస్సు గల వారిని లక్ష్యంగా చేసుకుని యువ తరాన్ని భాగస్వామ్యం చేయడం మొదటి ప్రామాణికంగా పరిగణించాలన్నారు.మూడు దశల్లో భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం మిస్డ్ కాల్‌లు, నమో యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ అందుబాటులో ఉంటుంది అని నమోదు ప్రక్రియ గురించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ చేతులమీదుగా జిల్లా అధ్యక్షులు పరమేశ్వర రావు సభ్యత్వం మిస్డ్ కాల్ ద్వారా పొందినారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వారు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ప్రతి బూతుకు 200 మంది సభ్యత్వం పొందే లాగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని నాలుగు లక్షల సభ్యత్వాలు జిల్లాలో పూర్తి చేసుకునేలా ప్రణాళికల సిద్ధం చేశామని దీనికి అనుగుణంగా

ప్రత్యేకమైన కమిటీలను నియమించామని తెలియజేశారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ శాసనసభ్యులు వేమాని నాయకులు ఘనంగా సత్కరించారు. జిల్లా నుండి పలువురు నాయకులు బిజెపిలో చేరారు.వీరికి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో

జిల్లా ఇంచార్జి కర్రి చిట్టిబాబు , సభ్యత్వ జిల్లా ఇంచార్జి బీవీ ఎస్ వర్మ ,రాజుబాబు, రామకృష్ణ మరియు జిల్లా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సెయింట్ జోసెఫ్ కళాశాలలో అధ్యాపక దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సెయింట్ జోసెఫ్ కళాశాలలో అధ్యాపక దినోత్సవ వేడుకలు జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అధ్యాపక దినోత్సవం ఘనంగా జరిగిందని ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు ఉదయం తొమ్మిది గంటలకి ప్రారంభమైన వేడుకల్లో పూర్వ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులందరూ అంజలి ఘటించారు . తదనంతరం జీవితంలో గురువు ప్రాధాన్యత గురించి విద్యార్థినులు ప్రసంగాలు చేసి చక్కని పాటలతో అలరించారు. అన్ని రంగాల్లోఅత్యుత్తమ ప్రతిభ చూపిన అధ్యాపకులను ప్రిన్సిపల్ శాలువాలతో సన్మానించారు విద్యార్థినులు తమ తమ టీచర్ల పట్ల అభిమానాన్ని చాటి చెబుతూ తరగతి గదుల్లో టీచర్లతో కేకులను కేకులను కోయించి గ్రీటింగ్ కార్డులు ,బొకేలతో సత్కరించారు సాయంత్రం వరకు రకరకాల ఆటలను టీచర్లకి నిర్వహించి విజేతలకు ప్రిన్సిపల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సీనియర్ అధ్యాపకులు డాక్టర్ అరుణ ని ప్రిన్సిపల్ శాలువాతో సన్మానించారు. స్టూడెంట్ కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ హరిణి , డా. రమణీలత,

పావని , ప్రమీల, పవన్ కుమార్ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారని కళాశాల ప్రె స్ ఇంచార్జ్ డాక్టర్ పీకే జయలక్ష్మి తెలిపారు.

## పరిశ్రమల సహకారంతో 30 వేల దోమతెరలు పంపిణీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఇటీవల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా బీసీ, ఎస్సీ,ఎస్ టి హాస్టల్స్ లో విద్యార్థులకు మరియు గిరిజన మారుమూల ప్రాంతాలలో గల ప్రజలకు ఉచితంగా 10,000 దోమతెరలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు.

హేటీరోల్యాబ్స్-2500, వేనువిన్-2500, డెక్కన్ ఫైన్ కెమికల్స్-2000, రిప్రా టెక్నిక్-500, ఫోరస్ ల్యాబ్స్-2000, వసంత కెమికల్స్-1000, ఈసాయి ఫార్మా కెమికల్స్-3500, అపిటోరియా ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్-2500, తనిష్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, యూనిట్ (9)-1000, అలివిరా యానిమల్ హెల్త్ లిమిటెడ్-1000, కాన్సాయి నెరోలెక్ పెయింట్స్ లిమిటెడ్-1000, ఏషియన్ పెయింట్స్-500, టోయోట్స్ ప్రైవేట్ లిమిటెడ్-10,000 దోమతెరలను అందించడం జరిగిందన్నారు.పై కంపెనీల నుండి సుమారు. రూ. 66 లక్షల విలువ గల 30 వేల దోమ తెరలను సేకరించడం జరిగిందని, సేకరించిన దోమతెరలను పంపిణీ చేయడానికి అన్ని చర్యలు చేపట్టినట్లుగా కలెక్టర్ తెలిపారు. అందులో 20వేల దోమతెరలను అల్లూరి జిల్లాకు పంపడం జరిగిందన్నారు. పది వేల దోమ తెరలు జిల్లాలో పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు.30 వేల దోమ తెరల్లో 20వేల దోమతెరలను అల్లూరి జిల్లాకు అనకాపల్లి జిల్లా నుంచి పంపడం జరిగింది. మిగిలిన 10 వేల దోమ తెరలను అనకాపల్లి జిల్లాలో పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగింది.

### వరద బాధితులకు అండగా హోంమంత్రి అనితమ్మ సైన్యం

విజయవాడలో వరద బాధితుల కష్టంలో అండగా నిలిచింది హోంమంత్రి అనితమ్మ సైన్యం. పాయకరావుపేట నియోజకవర్గం నుంచి హోంమంత్రి అనితమ్మ సైన్యం విజయవాడ వరద బాధితులకు ఆహారం అందించింది. పాయకరావుపేట నుంచి 10 వేల మందికి సరిపడా వాటర్ బాటిళ్లు, బిస్కట్ ప్యాకెట్లు తీసుకొచ్చి.. సింగ్ నగర్ లో హోంమంత్రి అనితమ్మ చేతుల మీదుగా బాధితులకు అందజేశారు.

శుక్రవారం 06 -09-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
భాద్రపద మాసం

| | |
|---|---|
| తిథి | : బ. తదియ ఉ. 11.54 |
| నక్షత్రం | : హస్త ఉ. 07.54 |
| వర్జ్యం | : సా. 04.44 ల 06.31 |

## జీ తెలుగు వినాయక చవితి మెగా సంబరం ఆర్ఆర్ఆర్ గణేశా.. ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు!

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఫిక్షన్, నాన్-ఫిక్షన్ షోలతో నిరంతం తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. పండుగల వేళ రెట్టింపు వినోదంతో అలరించే జీ తెలుగు ఈ వినాయక చవితికి మరో సరికొత్త కార్యక్రమాన్ని అందించేందుకు సిద్ధమైంది. అలనాటి తారలు రాధ, రాధిక ముఖ్య అతిథులుగా సందడి చేసిన జీ తెలుగు మెగా సంబరం ఆర్ఆర్ఆర్ గణేశా. మీ అభిమాన నటీనటులు, ముఖ్య అతిథుల సమక్షంలో అంగరంగవైభవంగా జరిగిన వినాయక చవితి వేడుక ఆర్ఆర్ఆర్ గణేశా ఈ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు, మీ జీ తెలుగులో, తప్పక చూడండి!జీ తెలుగు నటీనటులు అందరూ కలిసి ఈ వినాయక చవితిని ప్రత్యేకంగా జరుపుకోనున్నారు. ఈ కార్యక్రమానికి టాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ రాధ, రాధిక ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. రాధ, రాధిక గ్రాండ్ ఎంట్రీతో ప్రారంభమయ్యే ఈ వేడుక ఆద్యంతం మనసును హత్తుకునే ప్రదర్శనలు, కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో సరదాగా సాగింది. డైలాగ్ వార్తో మొదలైన రాధ, రాధికల జట్ల మధ్య పోటీ అంత్యాక్షరీతో మరింత సబంరంగా కొనసాగింది. ఆటపాటలతో పాటు, ఆకట్టుకునే స్కిట్‌తో డ్రామా జూనియర్స్ పిల్లల ప్రదర్శన ప్రేక్షకులను అలరిస్తుంది. అంతేకాదు, జీ తెలుగు పాపులర్ రియాలిటీ షో 'బ్రతుకు జట్కా బండి'ని ఈ వేదికపై మరోసారి ప్రేక్షకులకు అందించారు.

## వినాయక చవితి నిర్వహించే మండప నిర్వహకులకు సూచనలు తెలియజేసిన సీఐ విద్యాసాగర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విఘ్నాలకు అధిపతి వినాయకుడు వినాయక చవితి సందర్భంగా ఈ శనివారం నుంచి విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో మండపాలు ఏర్పరిచి పూజలు చేసే మండప నిర్వహకులకు మల్కాపురం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ విద్యాసాగర్ పలు సూచనలు తెలియజేశారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించే పూజలలో ఎలాంటి అపశ్రుతి జరగకుండా ముందస్తు చర్యలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. మండపాల దగ్గర డిజె సౌండ్ లు నిషేధమని ఆయన తెలిపారు. పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరిగిన కమిటీ సభ్యులే పూర్తి బాధ్యత వహిస్తారని ఆయన తెలియజేశారు. అవసరమైతే సీసీ కెమెరా ఏర్పాటు చేసుకొని మండపాల దగ్గర రాత్రులు ఒక సహాయకుడి నీ ఉంచాలని ఆయన సూచించారు. పోలీసు వారి నిబంధనలు పాటించి భక్తిశ్రద్ధలతో పూజలు జరుపుకోవాలని ఆయన నిర్వాహకులుకు తెలియజేశారు.



తిరువూరు టౌన్ గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో జీవనం స్తంభించి లోతట్టు ప్రాంతాలలో నీళ్లు బయటకు వెళ్లే వీలు లేక సరైన మురుగునీటిపారుదల వ్యవస్థ లేక ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతాల్లో తిరువూరు నగర పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా తిరువూరు 8వార్డ్ నందు కచ్చా కాలువలు తీస్తున్న కార్యక్రమాన్ని శానిటరీ సిబ్బంది సచివాలయ సిబ్బందితో పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ నాల్లా సురేంద్ర.

## అయోధ్యనగర్ 32 వ వార్డ్ లో ముంపుకు గురైన ప్రాంతంలో హోం మంత్రి అనిత పర్యటన

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అయోధ్య నగర్ 32 వ వార్డ్ లో ముంపుకు గురైన ప్రాంతంలో రోడ్లపై ఉన్న వరద, స్కూల్ లోని వరద నీటిని పై ఐఏఎస్ అధికారి విజయరామరాజుతో చర్చించిన మంత్రి, వరద నీటిని గట్టుపై నుండి తోడి వేస్తున్న ప్రదేశాన్ని పరిశీలించారు.

సీనియర్ ఐఏఎస్ అధికారి విజయరామరాజు తో వార్డులో ఉన్న వరద సాయంత్రానికి క్లియర్ అయ్యేలా చర్యలు చేపట్టాలని ఫైర్ ఇంజన్ల ద్వారా పారిశుధ్య పనులు ప్రారంభించాలని సూచించారు.

ప్రజలకు అందుతున్న అహార, మంచినీటి, వైద్య సదుపాయాలు ఆగకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రేపటికల్లా అయోధ్యనగర్ 32 వార్డ్ సాధారణ స్థితికి తీసుకువస్తామని విజయరామరాజు తెలియజేశారు.

విశాఖ సమాచారమ్
శుక్రవారం 06-09-2024

# మంచి విషయాలు

మంచివిషయాలు ఎన్నిసార్లైనా చదవచ్చు, చదవాలి!

ఎలాగంటే... రోజూ పళ్ళుతోముతాము, స్నానం చేస్తాము, దేవునికి పూజచేస్తాము, భోజనం చేస్తాము, అలాగే మంచి విషయాలు మననం చేసుకుంటూనే వుండాలి!

లేదా మన మనసు, హృదయం, ఆలోచనలు మురికిపట్టిపోతాయి. ఇంతకుముందు మీరు చదివినదే అయినా మరోసారి చదవండి.

కోపిష్టి అయిన తన కొడుక్కి ఓ తండ్రి కొన్ని మేకులు ఇచ్చి "నీకు రోజుకి ఎంత మంది మీద అయితే కోపమొస్తుందో అన్ని మేకులు గోడకు కొట్టు" అని అన్నాడు.!

మొదటి రోజు 20, తర్వాతి రోజు 15, మూడవ రోజు 10 ఇలా తన చేతిలో ఉన్న మేకులన్నీ గోడకు కొట్టేశాడు కొడుకు.

మేకులు అయిపోగానే కొడుకు తండ్రి దగ్గరికి వచ్చి "నాన్నా మీరిచ్చిన మేకులన్నీ అయిపోయాయి" అని అన్నాడు.

"ఓ అంటే నీకు చాలా మంది మీదే కోపం వచ్చిందిరా.. " అన్నాడు తండ్రి కొడుకుతో !

"ఆ అయితే. రేపటి నుండి రోజుకు కొన్ని మేకుల చొప్పున గోడ నుండి నువ్వు కొట్టిన మేకులు తీసేయ్!" అన్నాడు కొడుకుతో తండ్రి.

తండ్రి చెప్పినట్టే కష్టపడి గోడకు కొట్టిన మేకులన్నీ తీసేశాడు కొడుకు కొన్ని మేకులు తొలగించడానికి చాలా కష్టపడ్డాడు.

"ఏమయ్యిందిరా ?" అని అడిగాడు కొడుకుని తండ్రి..

"గోడకు కొట్టిన మేకులన్నీ తీసేశాను నాన్నా!" అన్నాడు కొడుకు.

"మరి గోడ ఎలా ఉందిరా ?"

"మేకులైతే తీసేశాను కానీ.. వీటి వల్ల గోడలకు అయిన రంధ్రాలు మాత్రం అలాగే ఉన్నాయి నాన్నా!" అన్నాడు కొడుకు.

అప్పుడు తండ్రి.. కొడుకుతో.. "చూశావా.. మేకులు కొట్టేటప్పుడు ఈజీగా కొట్టావ్.! తీసేటప్పుడు చాలా కష్టపడ్డావు. మేకులు తీసినా రంధ్రాలు మాత్రం అలాగే ఉన్నాయి."

అంటే మనకి చాలా మంది మీద కోపం వస్తుంది,
ఆ కోపంలో వాళ్ల మనస్సును గాయపరుస్తాం
(అంటే మేకులు కొడతాం),
తర్వాత సారీ చెప్పేస్తాం
(అంటే కొట్టిన మేకులు తీసేస్తాం),
కానీ సారీ చెప్పినంత మాత్రాన వారి మనస్సు అయిన గాయం (అంటే రంధ్రాలను) మాత్రం పూడ్చలేం.
అందుకే మాట-తూటా లాంటిది,
ఆచితూచి మాట్లాడుదాం,
ఇతరులను నొప్పించకుండా మాట్లాడుదాం-
ప్రేమగా మాట్లాడుదాం!
మనసుకు మేకులు కొట్టడం తగ్గిద్దాం.



## తెలుగుదేశం పార్టీ నుంచి సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సస్పెన్షన్

ఆదిమూలంపై లైంగిక వేధింపుల ఆరోపణలతో చర్యలు. 2024 ఎన్నికల ముందు వైసిపి నుండి టిడిపి లో చేరి ఎంఎల్ఏ గా గెలిచిన కోనేటి ఆదిమూలం.




# విమర్శలు మాని సహాయం చేయండి : గంటా నూకరాజు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం విమర్శలు మాని వరదబాధితులకు సహాయం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ కు సూచించారు. స్థానికం గా గురువారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ గత నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు కారణంగా విజయవాడ చుట్టుప్రక్కల గ్రామాలు నీటిలో మునిగి ప్రజలు అష్టకష్టాలు పడుతుంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంకితభావం తో అధికార యంత్రాంగాన్ని సమన్వయం చేసుకొని సహాయక చర్యలు చేపడుతుంటే జగన్ రెడ్డి మాత్రం దురుద్దేశ్యపూర్వక ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. చంద్రబాబు ఏడు పదుల వయస్సులో కూడా రాత్రింబవళ్ళు బాదితులను ఆదుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. సినీరంగ ప్రముఖులు, వ్యాపార సంస్థ ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్చంద సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటురంగ ఉద్యోగ యూనియన్ నాయకులు, క్రీడాకారులు అందరూ తనదైన శైలిలో సహాయం చేస్తుంటే మెచ్చుకోవలసింది పోయి విమర్శలు చేయడం తగదని అన్నారు. నేడు వరదలకు విజయవాడ నీటమునగడానికి కారణం నాడు అధికారంలో ఉన్న వైసిపీ చేసిన పాపాలేనని అన్నారు. 2019-24 మధ్య కాలంలో అడ్డూ అదుపు లేకుండా ఆక్రమించి నీటి కుంటలను పూడ్చేసి నిర్మాణాలు చేశారని అన్నారు. అంతేకాకుండా మొదటినుండి అమరావతిని వ్యతిరేకస్తున్న వైసిపీ పెద్దల దుహంకారంతో నేడు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. ఎవరో దుండగులు ప్రకాశం బ్యారేజిలోకి పడవలను వదిలారని దీని కారణంగా అమరావతి నీటమునిగిందని చెడు ప్రచారం చేద్దామని జగన్ ఎత్తుగడచేసారని ఆయన ఆరోపించారు . విపత్తులు సంభవించిన సమయం లో బాధితులకు న్యాయంచేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేయింబళ్ళు శ్రమిస్తున్నారని అంటూ,అడ్డగోలుగా పెరుగుతున్న అక్రమణలను తొలగించి విజయవాడ నగరాన్ని కాపాడాలని ఆయన ముఖ్యమంత్రి ని కోరారు.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు కలెక్టర్ సత్కారం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలంనుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపి కయినా పలువురు ఉపాధ్యా యులను జిల్లా కలెక్టర్ గురువారం ఘనంగా సత్కరించారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా విశాఖ లో గల ఓ ఫంక్షన్ హాల్ లో జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఆయన శాలువ కప్పి మెమెంటో, ధ్రువపత్రాలు అందజేసి ఘనం గా సత్కరించారు. కార్యక్రమం లో ఎం ఎల్ ఆ వెలగపూడి కృష్ణబాబు, ఎం ఎల్ సి వేపాడ చిరంజీవి రావు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు :** భీమిలి మండలం నుండి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా తాటితూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుభుక్త సన్యాసినాయుడు, కొసనవాని పాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకరరావు, భీమిలి జీవీఎంసీ నెహ్రూ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, దిబ్బలపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎల్లాజీ రావు అలాగే చిట్టివలస జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు డి సత్యనారాయణ, చిట్టివలస జిల్లా పరిషత్ బాలికలఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రోజారమణి జీవీఎంసీ అంబేద్కర్ పాఠశాలనుండి మురళీ కృష్ణ ఎంపికయ్యారు. ఎంపికయినా ఉపాధ్యాయులను జిల్లా విద్యా శాఖాధికారిణి ఎల్ చంద్రకళ, మండల విద్యాశాఖాధికారిణి శివరాణి, జయప్రద ప్రత్యేకంగా అభినందించారు.

# సన్ స్కూల్‌లో ఘనంగా గురుపుజోత్సవం





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక బ్యాంక్ కోలనీ వద్ద గల సన్ స్కూల్ ఆవరణలో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనం గా జరిగాయి. మాజీ రాష్ట్రపతి, ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భం గా సన్ స్కూల్ కరస్పాడెంట్ కైతపల్లి శ్రీనివాస్, అధ్యక్షురాలు లక్ష్మి లావణ్యలు రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భం గా విద్యార్థులు ఆటపాటలతో అలరించి ఉపాధ్యాయులను పూజించారు. ఈసందర్భం గా సన్ స్కూల్ అధినేత శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సత్ప్రవర్తన తో, మంచి క్రమశిక్షణ తో ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నతులు కావాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి నగదును, జ్ఞాపికలను అందజేశారు. చివరిగా జరిగిన కార్యక్రమం లో 2023-24 విద్యాసంవత్సరం లో 10 వ తరగతిలో ప్రతిభ కనబరిచిన 25 మంది విద్యార్థులకు జ్ఞాపికలు, 595 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 4 వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని రిషిత కు 25 వేల రూపాయిలు, 590 పైబడి మార్కులు సాధించిన 6 గురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయిలు 585 మార్కులు పైబడి మార్కులు సాధించిన 8 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 వేల రూపాయలనుమొత్తం 2లక్షల 25 వేల రూపాయిలను సన్ స్కూల్ అధ్యక్షురాలు లక్ష్మి లావణ్య, కరస్పాండెంట్ కైతపల్లి శ్రీనివాస్ విద్యార్థులకు నగదు పురస్కారాలుగా అందజేశారు. కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ్ ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లేబెన్స్ హిల్ఫ్ దివ్యాంగుల పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లేబెన్స్ హిల్ఫ్ దివ్యాంగుల పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బ్రహ్మకుమారీస్ నుండి రామేశ్వరి, రమ,లేబెన్స్ హిల్ఫ్ సంస్థ అధ్యక్షులు సుధాకరరెడ్డి , డైరెక్టరు లక్ష్మీ సూర్య, ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానాలు శాలువాలతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, మానసిక దివ్యాంగులు పాల్గొని విజయంతం చేశారు.

## 28 ఇసుక నిల్వ కేంద్రాలలో అందుబాటులో ఉన్న నిల్వలు 14,48,302 మెట్రిక్ టన్నులు

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ఇసుక నిల్వాలు తగ్గుముఖం పడుతున్నాయని, వర్షాకాలాన్ని ముగిసిన తురువాత ఇసుక నిల్వలకు కొరత ఉండబోదని వాణిజ్య పన్నుల శాఖ ఛీఫ్ కమీషనర్, గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. వివిధ రీచ్ ల నుండి సరఫరా నిలిచిపోయిందని, వర్షాలు తగ్గుముఖం పట్టి, రవాణా పరిస్థితులు మెరుగైన తురువాత పూర్తి స్థాయిలో ఇసుక అందుబాటులోకి వస్తుందన్నారు. శుక్రవారం నాటికి 28 ఇసుక నిల్వ కేంద్రాలలో 14,48,302 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. గురువారం 11,218 మెట్రిక్ టన్నుల ఇసుక కోసం రాష్ట్ర వ్యాప్తంగా 948 మంది ధరఖాస్తు చేసుకోగా, వారితో పాటు పెండింగ్ లో ఉన్న 82 ధరఖాస్తుదారులకు 1,129 మెట్రిక్ టన్నుల ఇసుక, మొత్తంగా 1030 మంది ధరఖాస్తుదారులకు 12,345 మెట్రిక్ టన్నుల ఇసుకను సరఫరా చేసామన్నారు. పలు చోట్ల రహదారులు దెబ్బతిన్న పరిస్థితిలో వినియోగ దారులు తమవంతు సహకారం అందించాలని ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.

## పర్యాటక శాఖకు భూములను పరిశీలించిన జ్ఞానవేణి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిల్లా పర్యాటక శాఖ అధికారిణి జ్ఞానవేణి భీమిలి మండల పరిధిలోగల చేపలుప్పాడ, కాపులుప్పాడ గ్రామాల్లో గల పర్యాటక శాఖకు సంబంధించిన భూములను భీమిలి మండల సర్వేయర్ తో పాటు పరిశీలించారు. కోర్టు ద్వారా క్లియరెన్స్ వచ్చిన భూములను స్వాధీన పరుచుకోవడానికి, అక్రమణలు నిరోధించడానికి ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలియజేశారు. ఓ&ఎం ద్వారా ప్రాజెక్టు నిర్వహిస్తున్న బే వాచ్ కూడా కలెక్టర్ ఆదేశాలతో సర్వే నిర్వహించడం జరిగిందనీ,. పూర్తి నివేదిక కలెక్టర్ గారికి సమర్పిస్తామని తెలిపారు. ఋషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్ నోడల్ ఆఫీసర్‌గా, బ్లూ ఫ్లాగ్ నిబంధనలకు అనుగుణంగా పునర్నిర్మాణ చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు.

# విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సత్కారం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయ దినోత్సవము సందర్భంగా అనకాపల్లి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవరపాలెం బ్రాంచ్ చీఫ్ మేనేజర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ మేనేజర్ కే స్రవంతి గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పలువురుఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో ఏ ఎం ఏ ఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్, వెట్రన్ టెన్నిస్ క్రీడాకారుడు విల్లూరి అప్పలస్వామి నాయుడు, కె.వి గౌరీపతి (విశ్రాంత జిల్లా విద్యాశాఖ ఇన్చార్జ్ అధికారి ప్రముఖ సంఘ సేవకులు), శ్రీ ఎన్. శంకర్రావు (మాస్టర్ కొండ మాస్టర్ స్కూల్ ), కే ఎస్ వి సత్యనారాయణ (రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ) లను సత్కరించారు కార్యక్రమంలో క్యాషియర్ సెడ్న్ రాజు, పి సూర్యకుమారి, భవాని, వి శేఖర్, అప్పారావు, మోహన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నడుస్తున్న చరిత్ర పుస్తకావిష్కరణ

**విజయనగరం, (విశాఖ సమాచారమ్):** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలపై జిల్లా కేంద్రానికి చెందిన రచయిత, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తెలుగు భాషా విశిష్ట సేవా పురస్కార గ్రహీత సముద్రాల గురుప్రసాద్ రాసిన నడుస్తున్న చరిత్ర పుస్తకాన్ని మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు ఆవిష్కరించారు. 2024 ఎన్నికల్లో 175 నియోజకవర్గాల ఫలితాలతో పాటు, ఫలితాలను ప్రభావితం చేసిన వివిధ అంశాలపై, పార్టీల వారీగా ఫలితాలపై పుస్తకం బాగుందని అశోక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యులు బవిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయసంస్థ మాజీ అధ్యక్షులు రొంగలి పోతన్న, రచయిత సముద్రాల గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరికి పెరుగుతున్న వరద ఉధృతి

ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉంది.ప్రస్తుతానికి ధవళేశ్వరం వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 9.1 లక్షల క్యూసెక్కులు ఉంది. గోదావరి పరివాహక, లంకగ్రామ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వరదనీటిలోకి ప్రవేశించవద్దు. కాలువలు,కల్వర్టులకు దూరంగా ఉండండి. పడిపోయిన విద్యుత్ లైన్లకు, స్తంభాలకు దూరంగా ఉండండి. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయకండి.

# మట్టి వినాయక ప్రతిమలు పంపిణి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం జరుపుకోనున్న వినాయక చవితి పండుగ సందర్భం గా భీమిలి జోన్ పరిధి చిట్టివలస లో గురువారం వినాయక ప్రతిమల పంపిణి కార్యక్రమం జరిగింది దాతల సహాయ సహాకారాలతో వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా హాజరైన గ్రామ పెద్ద రంగూరి సీతారాం దొర( రాంబాబు), తగరపువలస వర్తక సంఘము అధ్యక్షులు దుర్గా మురళీ చేతులమీదగా భక్తులకు వినాయక ప్రతిమలను అందజేశారు. కార్యక్రమం వెంపాడ శ్రీనివాస రెడ్డి, సతీష్, సందీప్, చిన్న రెడ్డి లీలావతి తదితరులు పాల్గొన్నారు.

# ఏదీ గుర్తుండటం లేదా, మర్చిపోతున్నారా



ఇటీవలి కాలంలో ఆధునిక జీవనశైలి లేదా మరే ఇతర కారణాలతో అందరిలో జ్ఞాపకశక్తి లోపిస్తోంది. ఏ విషయం గుర్తు పెట్టుకోలేకపోతున్నారు. మెదడు పనితీరు మందగిస్తోంది. ఈ క్రమంలో కొన్ని కూరగాయలు డైట్‌లో చేర్చితే మీ జీవన



విదానమే మారిపోతుంది. జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.

బీట్‌రూట్ బీట్‌రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెదడులో రక్త సరఫరాను మెరుగుపర్చడంతో జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

క్యారట్ క్యారట్‌లో బీటా కెరోటిన్‌ఉంటుంది. ఇది విటమిన్ ఎ కింద కన్వర్ట్ అవుతుంది. విటమిన్ ఎ అనేది మెదడు కణాల్ని ఆరోగ్యంగా ఉంచడం ద్వారా జ్ఞాపకశక్తిని పెంచుతుంది. కంటి ఆరోగ్యానికి కూడా ఇది చాలా మంచిది

షిమ్లా మిర్చి షిమ్లా మిర్చిలో విటమిన్ సి పెద్దమొత్తంలో ఉంటుంది. ఇది మెదడు కణజాలాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది

.బ్రోకలీ బ్రోకలీలో విటమిన్ సి, విటమిన్ కే పెద్దమొత్తంలో ఉంటుంది. ఇది మెదడు



కణాల్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్‌కు గురి కాకుండా కాపాడుతుంది. జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది .

పాలకూర పాలకూరలో విటమిన్ కే, ఫొలేట్, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు మెదడు కణాల్ని ఆరోగ్యంగా ఉంచడంలో



కీలకభూమిక వహిస్తాయి. జ్ఞాపకశక్తిని పెంపొందిస్తాయి

# నిమ్మతో ఈ పదార్థాలు కలిపి రాస్తే అద్భుతమైన అందం

ప్రకృతిలో లభించే వివిధ రకాల పదార్థాల్లో ఆరోగ్యానికి కావల్సిన అన్ని పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. నిమ్మకాయలో విటమిన్ సి సమృద్ధిగా లభిస్తుంది. ఓవరాల్ ఆరోగ్యంతో పాటు చర్మం నిగారింపు కూడా ఉంటుంది. చర్మం నిగారింపుకు నిమ్మకాయ ఎలా ఉపయోగపడుతుందో తెలుసుకుందాం.

నిమ్మకాయ పెరుగు పసుపులో నిమ్మరసం కలిపి రాస్తే ఇన్‌ఫమేషన్ సమస్య తగ్గుతుంది.



ముఖం క్లీన్ అండ్ గ్రీన్ అవుతుంది. రెడ్‌నెస్ పోతుంది చర్మం నిగారింపు కోసం పెరుగులో కొద్దిగా నిమ్మరసం కలిపి ముఖానికి మాస్క్ రాసుకోవాలి. పెరుగు చర్మానికి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది.నేచురల్ గ్లో తేనె, నిమ్మరసం కలిపి ముఖానికి మాస్క్ కింద రాసుకోవాలి. దీనివల్ల ముఖం హైడ్రేట్ అవుతుంది. నిమ్మకాయతో ముఖం మెరుస్తుంది. చర్మం మృదువుగా మారుతుంది. నిగనిగలాడుతుంది

స్క్రబ్బింగ్ కోసం ముఖం శుభ్రంగా ఉంచేందుకు నిమ్మరసంలో కాస్త పంచదార కలిపి ముఖానికి స్క్రబ్బింగ్ చేయాలి. ఇలా చేయడం వల్ల చర్మం డెడ్ సెల్స్ తొలగిపోతాయి. ముఖం నిగారింపుకు ఉపయోగపడుతుంది

సహజసిద్ధమైన బ్లీచింగ్ తాజా నిమ్మకాయల రసం పిండి నేరుగా ముఖంపై మచ్చలకు రాయాలి. పిగ్మంటేషన్ సమస్యను తగ్గిస్తుంది. చర్మం నిగనిగలాడుతుంది .విటమిన్ సి యాంటీ అక్సిడెంట్లు నిమ్మకాయలో విటమిన్ సి, యాంటీ అక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. సంపూర్ణ ఆరోగ్యానికి పవర్ హౌస్ అంటారు. చర్మం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరం. ముఖం నిగారింపుకు నిమ్మకాయ అద్భుతంగా



# చిన్ని కృష్ణుడికి ఆకలెక్కువ

చిన్నికృష్ణ.. ముద్దులకృష్ణ..మురిపాల కృష్ణ అంటూ గోవిందుడిని ప్రార్థిస్తాం.గోకులంలో చిన్నికృష్ణుడు ఎన్నో అద్భుతాలను ప్రదర్శించారు. కేరళలోని కొట్టాయం సమీపంలోని తిరువరప్పు శ్రీకృష్ణ ఆలయం ఎన్నో అద్భుతాలకు సాక్ష్యంగా నిలుస్తోంది. స్వామి వారి విగ్రహానికి ఏడుసార్లు మహానైవేద్యం పెడుతారు. ప్రతిసారి నైవేద్యం తగ్గిపోవడం విశేషం.

**పాండవులకు విగ్రహాన్ని ఇచ్చిన గోకుల నందనుడు..**

మహాభారత కాలంలో వనవాసం, అజ్ఞాతవాసం సమయంలో నాలుగు చేతులతో కూడిన తన విగ్రహాన్ని సాక్షాత్తు కృష్ణ పరమాత్ముడు పాండవులకు ఇచ్చినట్టు స్థలపురాణం చెబుతోంది. అజ్ఞాతవాసం అనంతరం పాండవులు వెళ్లే సమయంలో స్థానిక ప్రజలు తమకు ఆ విగ్రహాన్ని ఇవ్వమని ప్రార్థించడంతో వారికి ఇచ్చారు. అక్కడే ఒక మందిరాన్ని నిర్మించిన భగవంతుడిని స్థానికులు ఆరాధించేవారు. అయితే కాలక్రమంలో పూజలు లేకపోవడంతో కొందరు ఆ విగ్రహాన్ని సముద్రంలో కలిపివేశారు. అనంతర కాలంలో విశ్వమంగళం స్వామియార్ ఒక పడవలో అక్కడకు వచ్చారు. ఒక ప్రాంతంలో పడవ ముందుకు సాగకపోవడంతో సముద్రంలోకి దూకాడు. అడుగుభాగాన శ్రీకృష్ణ విగ్రహం కనిపించింది. వెంటనే తీసుకొని పడవను చేరుకున్నాడు. అయితే పడవ తూర్పువైపుగా పయనించి ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశానికి చేరుకోవడంతో అక్కడే విగ్రహాన్ని ప్రతిష్టించినట్టు తెలుస్తోంది.

**స్వామివారికి విశ్రాంతి కొన్ని నిమిషాలే..**ప్రతి రాత్రి ఏకాంత సేవ తరువాత ఆలయాన్ని మూసివేస్తారు. తరువాత కొన్ని నిమిషాల్లోనే ఆలయాన్ని తెరుస్తారు. ఈ సందర్భంగా తాళం రాకపోతే దానిని విరగొట్టేందుకు అర్చకుడు గొడ్డలి పట్టుకొని ఉంటారు. గ్రహణ





సమయాల్లోనూ ఆలయాన్ని మూసివేయరు. గతంలో ఒకసారి మూసివేస్తే స్వామివారు ఆకలితో బాధపడి నడుము చుట్టూ కట్టిన ఆభరణం వదులైంది. దీంతో గ్రహణ సమయాల్లోనూ మూసివేయరు. రోజుకు ఏడు సార్లు స్వామికి నైవేద్యాన్ని సమర్పిస్తారు. ఈ నైవేద్యం రుచికరంగా ఉంటుంది. భక్తులందరూ నైవేద్యాన్ని స్వీకరించాలని భగవంతుని అభీష్టం. అందుకే ప్రసాదం ఇంకా ఎవరికైనా అందలేదా అని పూజరులు అడుగుతారు. కంస వధ సందర్భంగా ప్రత్యేకమైన ఢంకాను కృష్ణుడు మోగించారట. అలాంటి ఢంకా ఇక్కడ ఉంది. ఆలయప్రాంగణంలో గణపతి,భూతనాథ,శివ, భగవతి, సుబ్రమణ్య, యక్షి ఆలయాలున్నాయి. పూరం ఉత్సవాల సందర్భంగా ఏనుగులతో పెద్ద ప్రదర్శన ఉంటుంది. పదేళ్లలోపు చిన్నారులు బాలకృష్ణుల అలంకారంలో ఆలయంలో తిరుగుతుంటారు.

# ప్రతిరోజు రాజ్మాను తీసుకుంటే ఈ సమస్యలకు చెక్..!



**బరువు తగ్గడానికి సహాయపడుతుంది:**
రాజ్మాలో ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల మనం ఎక్కువసేపు నిండుగా ఉంటాము. దీని వల్ల అనవసరమైన తినడం తగ్గుతుంది అలాగే బరువు తగ్గడానికి దోహదపడుతుంది.

**గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది:**
రాజ్మాలో ఫొలేట్ అనే పోషకం ఎక్కువగా ఉంటుంది. ఇది హెూమోసిస్టైన్ అనే హానికరమైన అణువుల స్థాయిని తగ్గించడానికి సహాయపడుతుంది.

**రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తుంది:**
రాజ్మాలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిని నెమ్మదిగా పెంచుతుంది. దీని వల్ల డయాబెటిస్ ఉన్నవారికి ఇది చాలా మంచి ఆహారం.

**ఎముకలను బలపరుస్తుంది:**
రాజ్మాలో కాల్షియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా ఉంచడంలో ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధులను నిరోధించడానికి సహాయపడతాయి.

**జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది:**
రాజ్మాలోని ఫైబర్ మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలను నివారించడానికి సహాయపడుతుంది.

**చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది:**
రాజ్మాలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు పడకుండా తగ్గిస్తుంది.

రాజ్మాను వివిధ రకాల వంటకాలలో ఉపయోగించి రుచికరమైన భోజనాలు తయారు చేసుకోవచ్చు. ఇది మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పప్పుధాన్యం. రాజ్మాను ఎలా ఉపయోగించాలి అనే దానిపై కొన్ని సూచనలు ఇక్కడ ఉన్నాయి:

**రాజ్మాతో తయారు చేసే వంటలు:**

**రాజ్మా కూర:**
రాజ్మాను ఉడికించి, దీనికి తగిన మసాలాలు, ఉల్లిపాయ, టమాటా, కొత్తిమీర వంటివి వేసి కూర తయారు చేసుకోవచ్చు. ఇది రోటీ, చపాతి లేదా అన్నంతో బాగా సరిపోతుంది.

**రాజ్మా దాల్:**
రాజ్మాను ఉడికించి, దీనికి బటర్‌మిల్క్, పుదీనా ఆకులు, వెల్లుల్లి వంటివి వేసి దాల్ తయారు చేసుకోవచ్చు. ఇది వేసవి కాలంలో చల్లగా తాగడానికి అద్భుతంగా ఉంటుంది.

**రాజ్మా బిర్యానీ:**
రాజ్మాను బిర్యానీ మసాలాలతో ఉడికించి, బిర్యానీ తయారు చేసుకోవచ్చు. ఇది ఒక రుచికరమైన, పోషక విలువలు కలిగిన భోజనం.

రాజ్మా ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఒక ఆహారం. అయితే, ఏ ఆహారాన్ని అయినా మితంగా తీసుకోవడం మంచిది. ఏదైనా ఆహారం మీ ఆహారంలో చేర్చే ముందు వైద్యుని సలహా తీసుకోవడం మంచిది.

# డబ్బు ఉన్నంత వరకే అన్నీ.. నిజమైన సంపద అంటే ఏంటీ..?

భార్య, భర్త, తల్లి, తండ్రి, కొడుకు, కూతురు.... బంధాలు మనిషిని స్వార్థం వైపు లాగుతాయి. 'నా వాళ్లే నాకు ముఖ్యం" అని దురాశ వైపు ఆలోచింపజేస్తాయి. సంపదలు కూడబెట్టేలా పురికొల్పుతాయి. చివరకు తనను తాను లేకుండా చేస్తాయి. ఈ విషయాల గురించి ప్రాచీన ఆధ్యాత్మిక గ్రంథాలు లోతుగా చర్చించాయి. తత్వవేత్తలు వివరంగా చెప్పారు.

**ప్రయోజనం కోసమే..**

డబ్బు ఉన్నంత వరకే బంధువులు, స్నేహితులు, చుట్టూ ఉన్నవాళ్లు అనురాగాన్ని కురిపిస్తారు. ఆ డబ్బు పోతేపలకరించే వాళ్లు కూడా ఉండకపోవచ్చు. సంపదతో వచ్చేవన్నీ సంపదతోనే పోతాయి. మనుషులు, వస్తువులు, ఆస్తిపాస్తులు.. అన్నీ అంతే. పదవి, అధికారం, పెద్ద ఉద్యోగం.. ఉన్నప్పుడు చుట్టూ పదిమంది. పొగ్గై తిరుగుతుంటారు. పొగుడుతుంటారు. సత్కారాలు, సన్మానాలు చేస్తారు. పదవిపోయాక మాములు జీవితం మాత్రమే మిగులుతుంది. చెరువులో నీళ్లు ఉన్నప్పుడు కప్పలు చేరతాయి. నీళ్లు ఎండిపోతే ఎటు కప్పలు అటు అటుపోతాయి. మనిషి స్వభావం కూడా అంతే. పెద్ద బంగళా, కార్లు, ఇంట్లో పని మనుషులు... అన్నీ పెరిగాయి. దాంతో బంధువులు, స్నేహితులు ఎక్కువయ్యారు. ఎప్పుడూ అతడితో కలిసి తిరిగేవాళ్లు. రైతుకు కుక్కలంటే ఇష్టం ఉండటం వల్ల విదేశాల నుంచి ఒక కుక్కను తెచ్చి పెంచుకునేవాడు. అతడి చుట్టూ ఉన్న వాళ్లు కుక్కను కూడా ప్రేమగా. అభిమానంగా, గౌరవంగా చూసేవాళ్లు. ఒకరోజు హఠాత్తుగా కుక్క చచ్చిపోయింది. దాని గురించి అందరూ తెగ జాలిపడ్డారు. కర్మకాండను పెద్ద ఎత్తున జరిపించారు. కొంతకాలానికి రైతుకు వ్యాపారంలో బాగా నష్టాలు వచ్చాయి. సంపదంతా కరిగిపోయింది. మళ్లీ తనకున్న నాలుగు ఎకరాల పొలం సాగుచేసుకోవాల్సి వచ్చింది. కానీ ఒకప్పుడు అతడి చుట్టూ ఉన్న జనం మాత్రం ఎవరూ మిగల్లేదు. ఇలాంటి మనుషుల గురించి, సంపదతో వచ్చే సుఖాలు, మనుషులు... మేడిపండులాంటి వాళ్లని ఆదిశంకరాచార్యులు భజగోవిందంలో చెప్తాడు.

**ఎవరికి వాళ్లే..**

వస్తువులు, మనుషులు, డబ్బు, అధికారం... మీద ఇష్టాన్ని పెంచుకున్నవాళ్లు, అంత తొందరగా వాటి నుంచి బయటపడలేరు. అవే



చివరకు ఎవరికి వాళ్లే మిగులుతారు. ఇదే విషయాన్ని రామదాసు 'దాశరథీ శతకం'లో 'తల్లిదండ్రులు, కొడుకులు, భార్య.. జీవితం మధ్యలో వచ్చినవాళ్లు.. జీవితాంతం తోడు ఉండరు. పుట్టినప్పుడు, చనిపోయేటప్పుడు ఒక్కరే ఉంటారు. అందుకే, సంసారం, సుఖం,

సంతోషం పూర్తిగా తోడు ఉంటాయి. అనుకోవడం పొరపాటు" అని చెప్తాడు.

**మేడిపండులాంటివే..**

రైతుకు తను పండించే పొలంలో బంగారం దొరికింది. వ్యాపారం ప్రారంభించాడు. వ్యాపారం కలిసొచ్చింది. దాంతో బాగా సంపాదించాడు. తమ సర్వస్వం అనుకుని బతికేస్తుంటారు. ఒకవేళ వాటి నుంచి పూర్తిగా బయటకొస్తే, సమాజంలో బతకడం కష్టం. అందుకే వాటితో అంటీముట్టనట్లు ప్రవర్తించాలి. శ్రీ రామకృష్ణ పరమహంస ఇలాంటి వాటి గురించి చెప్తూ.. భార్యాపుత్రులు, తల్లిదండ్రులు.. అందరితో కలసిమెలసి ఉండాలి. అందరితో ఆత్మీయంగా మెలగాలి. కానీ వాటిని పూర్తిగా మనసు దగ్గరకు రానివ్వకూడదు. వాళ్లెవ్వరూ పూర్తిగా తమ వాళ్లు కాదనే ఎరుకతో ఉండాలి. బంధాల్లో ఇరుక్కుపోతే పూర్తిగా కూరుకుపోతారు. బాధ, కోరిక, ఆవేశం, ఆశ.. లాంటివి ఎవరికి వాళ్లు వదిలించుకోవాలి. ఎప్పుడూ మనోధైర్యాన్ని కోల్పోకూడదు. బిడ్డలకోసం డబ్బు కూడబెట్టడం, జీవితం చివరిలో, ఆరోగ్యం బాగలేనప్పుడు వాళ్లు చూడలేదని బాధపడడం లాంటి వాటి నుంచి బయటపడాలంటే 'ఈ లోకంలో ఎవరికి వాళ్లమే' అనే ఆది శంకరాచార్యుల మాటలు గుర్తుపెట్టుకోవాలి. అప్పుడే ఎవ్వరూ మోహావేశాలకు లోనుకారు.

**స్వార్థంతోనే..**

భాగవతంలో బలిచక్రవర్తి తన తాత ప్రహ్లాదుడి మాటలు గుర్తు చేసుకుంటూ మనిషి సంపాదించుకునే సంపదంతా నిలకడ లేనిదని. అంతేకాదు మనిషిని నిజమైన ఆనందానికి దూరం చేసేదంటాడు. అలాగే బంధాలు సైతం మనిషిని స్వార్థంగా తయారు చేసేవే కానీ, సంతోషంగా జీవించడానికి కాదంటాడు. ఎలా అంటే...'చుట్టాలు దొంగలతో సమానం, కొడుకులు అప్పులవాళ్లు. భార్యాభర్తలు ముక్తిని దూరం చేసేవాళ్లు, సంపదలన్నీ ఎప్పుడు. ఉంటాయో ఎప్పుడు పోతాయో తెలియదు. శరీరం కూడా అలాంటిదే. ఎవరైనా దగ్గరయ్యేది కేవలం వాళ్ల స్వార్థం కోసమే.. అందువల్ల స్వార్థంతో దగ్గరయ్యే ఈ బంధాలకు దూరంగా ఉండమంటాడు. డబ్బుతో వచ్చే సుఖాలు నిజమని నమ్మితే స్వార్థంతో బతకాల్సి వస్తుంది. కుటుంబం, బంధాలు, సంపద.. పేరుతో మనిషి తనను తాను కుదించుకుంటూ, స్వార్థానికి అలవాటు పడిపోతున్నాడు. స్వార్థం వదిలి అందరూ తన వాళ్లు అనుకోవడమే జీవితానికి మంచిది. 'భ్రాంతి నుండి భగవంతుని దిశగా..."

**సేవే మార్గం** దేవుడికి దగ్గరవ్వాలని పూజలు, వ్రతాలు చేస్తుంటారు. కానీ, భౌతి కమైన సంపదలు, సుఖాల మీద ఆశ వదులుకోరు. వాటికోసం తప్పులు చేస్తుంటారు. తమ తప్పులు క్షమించమని దేవుడి దగ్గరకు వెళ్లి ప్రార్థనలు చేస్తుం టారు. ఇతరులను ముంచైనా సరే.. సంపదలు, సౌకర్యాలు, సంతోషాల్లో మునిగితేలాలని తాపత్రయపడుతుంటారు. కానీ, ఆధ్యాత్మిక గ్రంథాలు.. నీతి నియమాలతో ధర్మబద్ధంగా బతక మని చెప్తాయి. అంతే గానీ పుట్టిన పిల్లలను కనిపెంచిన తల్లిదండ్రు లను అనాథలుగా వదిలేయమని చెప్పవు. అయితే వాళ్ల కోసం ఖర్చు పెట్టడంతోపాటు, సంపాదించిన దానిలో కొంత సేవకోసం వినియో గించమని బోధిస్తాయి. నిస్వార్థం గా ఎవరికి వాళ్లు ఇతరులకోసం కష్టపడటాన్నే పుణ్యఫలంగాభావించమంటాయి. సంకుచితం, స్వార్థం వదిలేసి, తోటి వాళ్లంద మనవాళ్లే అనుకుంటే చాలు. ఆ ఆలోచనే సంతోషాన్నిస్తుంది. ముందుకు నడిపిస్తుంది.

# ఉదయాన్నే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే

పరగడుపున శుద్ధమైన తాగునీరు తాగాలి. నీటిని తాగడం వలన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయి. ఉదయం నిద్ర లేవగానే ఖాళీ కడుపుతో నీళ్లు తాగితే శరీర జీవక్రియ రేటు సాధారణం కంటే 30% పెరుగుతుంది. ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పేగు కదలికలు ఆరోగ్యంగా మారతాయి. జీర్ణ ప్రక్రియ సులువుగా జరుగుతుంది. ఉదయం నీళ్ల తాగడంతో శరీరం డీహైడ్రేషన్ కాకుండా ఉంటుంది.నీళ్ల రోగ నిరోధక శక్తి పెరగడానికి దోహదం చేస్తుంది.



ఉదయం నీళ్ల తాగితే బరువు తగ్గేందుకు అవకాశం ఉంటుందట. ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు 4 లీటర్ల నీరు తాగాలి. తాగితే కిడ్నీ రాళు రాకుండా ఉండడం.. ఇతరఅనారోగ్య సమస్యలకు నివారణగా పని చేస్తుంది.

# నీరసంగా ఉందా

ఈ కాలంలో బత్తాయిలు ఎక్కువగా వస్తుంటాయి. వీటిని తింటే జలుబు చేస్తుందేమోనని కొందరు సందేహిస్తుంటారు కూడా. అలాంటి అపోహలను పక్కన పెట్టి తరచూ వీటిని తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ పొందొచ్చు. అవేమిటంటే...

వీటిల్లో ఎక్కువగా ఉండే విటమిన్-సి వివిధ అవయవాల పనితీరును మెరుగుపరుస్తుంది.శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపే డిటాక్సిఫైయింగ్ ఏజెంట్‌లా పనిచేస్తాయి.ఒత్తిడీ,



కాలుష్యాల ప్రభావాన్ని తగ్గించడానికి సాయపడతాయి.వీటిల్లోని పీచు పదార్థం జీర్ణప్రక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని దూరం చేస్తుంది. కండరాలు పట్టేయడం, తిమ్మిర్ల బారిన పడకుండా కాపాడతాయి. అందుకే క్రీడాకారులకు వీటిని ఎక్కువగా సిఫారసు చేస్తుంటారు నిపుణులు.

ఎముకల ఆరోగ్యాన్నీ పరిరక్షిస్తాయి. ఆస్టియో, రుమటాయిడ్ ఆర్థరైటిస్‌ల బారినపడకుండా కాపాడతాయి. వీటిల్లోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు.. కళ్లను అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయి. శుక్లాలు పెరగకుండా చేస్తాయి. నీరసం, అలసటలను నివారించి శక్తిని పుంజుకునేలా చేస్తాయి. వీటిల్లోని విటమిన్లూ, మినరల్స్ చర్మాన్ని మెరిసేలా చేస్తాయి.

మచ్చలూ, ముడతలను తగ్గిస్తాయి. కొల్లాజన్ ఉత్పత్తిని పెంచి చర్మం సాగకుండా చేస్తాయి. జుట్టు ఆరోగ్యంగా ఉండాలన్నా వీటిని తీసుకోవడం ఎంతో అవసరం. ఇవి చివర్లు చిట్లిపోకుండా.. మెరిసేలా చేస్తాయి.

## వరదబాధితులకు న్యూసెంట్రల్ స్కూలువిరాళం



**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** శ్రీకాకుళంపట్టణానికి చెందిన న్యూసెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ పోలుమహంతి శ్రీకాంత్ మరియు పోలుమహంతి జగన్మోహనరావు మరియు సిబ్బంది, విద్యార్థుల తోడ్పాటుతో విజయవాడ వరదబాధితుల సహాయార్థం నిత్యావసరాల కిట్లు, కొత్త దుప్పట్లు, బట్టలు మరియు ఇతర సామగ్రిని బ్యాగులలో ప్యాక్ చేయించి విరాళంగా పంపించారు. వీరి సేవాతత్పరతకు అభినందనలు.. ధన్యవాదాలు తెలియజేద్దాం. ఇటువంటి సేవా కార్యక్రమాలలో ఎప్పుడూ ముందుంటున్న న్యూ సెంట్రల్ స్కూలు,శ్రీకాకుళం వారికి వారి సిబ్బందికి విద్యార్థులకు అభినందనలు.

## మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాదక ద్రవ్యల అక్రమ రవాణాను నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కంచరపాలెం సిఐ సీఐ ఎస్ భాస్కర్ రావు తెలిపారు ఈమేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ పరిధి జ్ఞానాపురం రైల్వే స్టేషన్ ప్లాట్ పామ్ 8 లో సి.ఆర్.పి.ఎఫ్ సిబ్బంధి, కంచరపాలెం పోలీసులు సంయుక్తంగా బుధవారం స్నిఫర్ డాగ్స్ స్క్వాడ్ తో విస్తృత తనిఖీలు చేపట్టారు. నగరం నుండి అన్ని వైపుల మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఉన్నతాధికారులు దృష్టి సారించారని గుర్తు చేశారు. ప్రజలు మాదక ద్రవ్య ల వినియోగంపై సమాచారం అందిస్తే తక్షం చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.

### వరద బాధితుల సహాయార్థం రూ.10లక్షల విరాళం అందచేసిన అంబికా దర్బార్ బత్తి సంస్థల చైర్మన్ అంబికా కృష్ణ



ఏలూరుకు చెందిన ప్రముఖ వ్యాపార సంస్థ అంబికా దర్బార్ బత్తి తరపున వరద బాధితుల సహాయార్థం ఇరు తెలుగు రాష్ట్రాలకు చెరో 5లక్షల రూపాయలు విరాళం అందచేసిన అంబిక సంస్థల చైర్మన్ అంబికా కృష్ణ.

ఎపి సిఎం చంద్రబాబుకు రూ.5లక్షల చెక్కును గురువారం ఉదయం అందచేసిన అంబిక కృష్ణ.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్ లో గల రాతి మెడ వద్ద, గవరపాలెం పరమేశ్వరి పార్కు సెంటర్ వద్ద మట్టి వినాయకుని విగ్రహాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు క్లబ్ అధ్యక్షులు సరిపల్లి రాజేష్, బుద్ధ రమణాజీ కే సతీష్, కే అచ్యుతరామయ్య ఏ కామేష్ సోమ సుందర్, కే ఎల్ కుమార్, రాజేష్ నాయుడు ,బుద్ధ రామకృష్ణ, సానా త్రినాథ్ . ఇన్నర్ వీల్ అధ్యక్షుడు శ్రీదేవి మంజు పాల్గొనడం జరిగింది ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు పి చందు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య పరిశ్రమ ఆర్థిక పరిపుష్టికి సమగ్ర ప్రణాళిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మత్స్య పరిశ్రమ ఆర్థిక పరిపుష్టికి సమగ్ర ప్రణాళికను రూపొందిస్తామని ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు మైలపల్లి లక్ష్మణరావు చెప్పారు. గురువారం ఫిషింగ్ హార్బర్లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కొత్త అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా మైలపల్లి లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మత్స్య పరిశ్రమకు జవసత్వాలు కల్పిస్తామని ప్రతీ ఆపరేటర్ మరియు మత్స్యకారుని సంక్షేమానికి గట్టి కృషి చేస్తామన్నారు. మత్స్య పరిశ్రమకు రావలసిన రాయితీలు,మత్స్య సంపదకు గిట్టుబాటు ధర కల్పించడం, వేట సాగిస్తున్న బోట్లకు రక్షణ పరికరాలు సమకూర్చడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించేందుకు పాటుపడతామని తెలియజేశారు.రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పీసీ అప్పారావు మాట్లాడుతూ మరబోట్లకు రావలసిన డీజిల్ ఆయిల్ సబ్సిడీ విషయమై తగిన ప్రయత్నాలు చేస్తామని, మత్స్యకారులు, బోటు ఆపరేటర్ల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామన్నారు.

రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలా గురువులు మాట్లాడుతూ కొత్త కార్యవర్గం మత్స్యకారులు, బోట్ల యజమానుల ఆశలు ఆశయాల కనుగుణంగా చేస్తుందన్న ఆశాభావం వ్యక్తపరిచారు. మత్స్య పరిశ్రమ బలోపేతం కావడంతో పాటు ఫిషింగ్ హార్బర్లో మరిన్ని వసతులు కల్పించడం అవసరమని అన్నారు. కొత్త కార్యవర్గం ప్రతీ బోటు యజమాని ఆశయాల మేరకు పనిచేయడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో .రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పేర్ల విజయచందర్, మరపడవల సంఘం నూతన ప్రధాన కార్యదర్శి సురపతి నర్సింగరావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ గణగళ్ళ రాజేష్, కోశాధికారి అర్జెల్ల చిన్న తదితరులు పాల్గొన్నారు. కొత్త కార్యవర్గంలో పది మంది ఉపాధ్యక్షులు,ఎనిమిది మంది కార్యదర్సులు మరో ఏడుగురు జాయింట్ సెక్రటరీలు, ఒక ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒక కోశాధికారి,ఇద్దరు జాయింట్ కోశాధికారులు ఉన్నారు.

## డైట్ లో ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాకులు, జుగల్ వాది ప్రవీణ బిరుదు గ్రహీత, పి. విజయబాబు, డైట్ కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పి. విజయ బాబు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఆయన భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతిగా , రెండో రాష్ట్రపతిగా పదవులకు వన్నె తెచ్చిన భారతరత్నం అని ప్రశంసించారు . ఈల పాటలతో విద్యార్థులను అలరించారు. కళాశాల చైర్మన్ రత్నాకర్ మాట్లాడుతూ విద్యావేత్త , రాజ నీతి కోవిదుడు అయిన సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాము అని తెలిపారు.సమాజన్ని మంచిగా మార్చే శక్తి ఉపాధ్యాయులకే ఉందని, పాశ్చాత్య దేశాల కంటే మన భారత దేశంలో ఉపాధ్యాయులు ఏమి ఆశించకుండా విద్యను బోధిస్తారని చెప్పారు. మన దేశ విద్యా విధానం వలనే మన భారతీయులు అభివృద్ధి సాధించిన దేశాలలోని ప్రముఖ కంపెనీలలో సి ఈ ఓ గా ఉంటున్నారని తెలిపారుగొప్ప ఉపాధ్యాయుల వలన గొప్ప సైంటిస్టులు, డాక్టర్స్, గొప్ప అధికారులు తయారు అవతారని భావి తరాలకు విద్యా విధానాన్ని అందించి సరైన దిశా నిర్దేశం చేయటం వలన జాతి నిర్మాణం లో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారు అన్నారు.కళాశాల చైర్మన్ రత్నాకర్ ముఖ్య అతిధి గా విచ్చేసిన పి.విజయ బాబు సాధించిన కొన్ని అవార్డులు ని ప్రస్తావిస్తూ ప్రపంచ రికార్డు గ్రహీత(లిమ్కా బుక్),స్వర్ణ కంకణ గ్రహీత,జీవన సాఫల్య పురస్కార గ్రహీత అని ప్రశంసించి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా డైట్ లో అత్యుత్తమ పనితీరు కనబరచిన ఉపాధ్యాయులకు వెండి పతకాలు, సర్టిఫికెట్స్ నగదు ప్రోత్సహాకాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వివిధ విభాగాధిపతులు, బోధన సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎం. దీపిక





**ఎలమంచిలి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ శ్రీమతి ఎం.దీపిక ఐపీఎస్., గారు ఎలమంచిలి టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు మైనర్లు డ్రైవింగ్ చేయకుండా చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ క్రమ బద్ధీకరించడం మరియు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం మరియు రోడ్డు భద్రత నియమాలను యువతకు అవగాహన కల్పించాలన్నారు.

గంజాయి అక్రమ రవాణా అరికట్టేందుకు, బెల్ట్ షాపుల పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.తరుచు రిపోర్ట్ అవుతున్న నేరాలు గురించి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు.రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు.ఈనెల 14 న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా రాజీపడదగ్గ కేసులను ఇరు పార్టీలకు కౌన్సిలింగ్ చేసి స్వచ్ఛందంగా రాజీ పడేలా చేసి తద్వారా కేసులు తగ్గించాలన్నారు. రాజీ పడదగిన సివిల్, క్రిమినల్ కేసులను మరియు చట్ట పరిధిలో రాజీపడే అవకాశం ఉన్న కేసులన్నింటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.జిల్లా ఎస్పీ తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. ధనుంజయ రావు, ఎస్సైలు కె.సావిత్రి, బి.రామకృష్ణ మరియు సిబ్బంది హాజరుగా ఉన్నారు.

## ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ 2024- 2026సంవత్సరాలకు గాను కొత్త కార్యవర్గం ఏర్పాటయింది..అసోసియేషన్ కొత్త అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన మైలపల్లి లక్ష్మణరావు నూతన కార్యవర్గాన్ని గురువారం ప్రకటించారు.కొత్త కార్యవర్గం బాధ్యతలు కూడా చేపట్టింది.ఏపీ మెకనైజ్డ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా మైలపల్లి లక్ష్మణరావు, ప్రధాన కార్యదర్శిగా సురపతి నర్సింగరావు, ఉపాధ్యక్షులుగా గరికిన పరశు రాముడు వాసుపల్లి రాజు, బడే అప్పన్న, పుక్కళ్ళ ఈశ్వరరావు, తోట సత్యరాజులు, మట్టా రాజు,కారి అప్పారావు, కోనాడ చిన్న, కార్యదర్శులుగా మేరుగు ధనరాజు,వాసుపల్లి ఎల్లారావు, మున్నం బాలాజీ,సీరం రామారావు, బొందు మసేను,కాకి శ్రీను, సూరాడ గురుప్రసాద్, కోల ఎల్లయ్య సంయుక్త కార్యదర్సులుగా బొడ్డురాజు,అమరకొండ, మైలపల్లి రాము,బొడ్డు అప్పన్న, చెల్లపల్లి సత్తిరాజులు, మైలపల్లి రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గణగళ్ళ రాజేష్,కోశాధికారిగా అర్జెల్ల చిన్న, సంయుక్త కోశాధికారులుగా బడే అనీల్,లండా ఉమాపతిలు బాధ్యతలు చేపట్టారు.రాష్ట్ర మరపడవల సంఘం మాజీ అధ్యక్షులు పి.సి. అప్పారావు, మరియు ఫిషరీష్ కార్పొరేషన్ మాజీ చైర్మన్లు కోలా గురువులు, పేర్ల విజయ్ చందర్ సమక్షంలో కొత్త కార్యవర్గం బాధ్యతలు చేపట్టింది. వారిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని బీచ్ రోడ్ ఫిషింగ్ హార్బారు సమీపానగల బాల వికాస ఫౌండేషన్ బ్రిడ్జి స్కూల్ ల్లో అలయన్స్ క్లబ్ విశాఖపట్నం నార్త్ సహకారమ్ తో గురువారం ఉదయం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బ్రిడ్జి స్కూల్ ఉపాధ్యాయు లు మహాలక్ష్మి...రమణి కుమారి మరియు దీప్తి నీ సత్కరించారు.

బాల వికాస్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశ రావు మాటలాడుతూ మనిషిని మనీషి గా మార్చే మహనీయు డు మరియు విద్యా ర్థుల భవిష్యత్తు ను తీర్చి దిద్దడం లో ఉపాధ్యాయుడు కీలకపాత్ర వహిస్తున్నారని అన్నారు ఉపాధ్యాయులు బాధ్యత తో వ్యవహరించాలని హితవు పలికారు..సమావేశం లో క్లబ్ అధ్యక్షులు గుప్త. కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్ .గుమ్మడి వీరబద్రరావు సూర్యా రావు తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను పూర్తి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో నిర్దేశించిన గృహ నిర్మాణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 6,276 (రూఫ్ లెవెల్ మరియు రూఫ్ కంప్లీటెడ్) గృహ నిర్మాణాలను వంద రోజుల్లో పూర్తి చేయవలసిందిగా లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ఈనెల 20వ తేదీ నాటికి శత శాతం పూర్తి చేయవలసిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. లక్ష్యసాధనలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 90 రోజుల పని దినాలు కల్పించడంపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చీడికాడ, అనకాపల్లి రూరల్, కోటవురట్ల, గొలుగొండ, అచ్యుతాపురం, మండలాల ఏఈ లు లక్ష్యసాధనలో మరింత మెరుగైన పనితీరును కనపరచాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.శ్రీనివాసరావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ శచిదేవి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ ప్రత్యేక అధికారి మంజుల వాణి, గృహ నిర్మాణ శాఖ డీఈ లు, ఇఇ లు, ఏఈ లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దర్శనం చేసుకున్న గ్రామ పెద్దలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ గ్రామంలో శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి పండుగ మహోత్సవ సందర్భంగా గురువారం గ్రామ పెద్దలు ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు, మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమ పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ వద్ద ఏర్పాటుచేసిన అన్న సమారాధన గ్రామ పెద్దలు ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూలోకమాంబ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందని , అమ్మవారి చల్లని చూపు ఈ ప్రాంత , గ్రామ ప్రజలు పై ఎల్లప్పుడూ ఉండాలని, సుభిక్షంగా ఆనందంగా ఉండేలా చూడాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండారు రామారావు, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, పైల హరీష్, వర్రీ హరి, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్యసేవా సంస్థ ద్వారా ఆన్‌లైన్ కవిసమ్మేళనం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 5 సెప్టెంబర్ 2024న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజున, ఖంభోలాజ్ సాహిత్య సేవా సంస్థ ద్వారా ఆన్‌లైన్ కవి సమ్మేళనం నిర్వహించబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం నుంచి కేవీ శర్మ హాజరయ్యారు. ప్రత్యేక అతిథి గౌరవనీయులైన డా. గులాబ్‌చంద్ పటేల్ గుజరాత్ నుండి హాజరయ్యారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సినీ నటుడు డాక్టర్ సునీల్ దత్ మిశ్రా అతిథిగా హాజరయ్యారు. ముంబైకి చెందిన శ్రీమతి రాగిణి రాగ్ సరస్వతి వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశిష్ట అతిథులకు సంస్థ అధినేత డాక్టర్ శైలేష్ వానియా శైల్ ఘన స్వాగతం పలికారు. పుష్ప అన్వన్ ప్రీతి పర్మార్ ప్రీతిచే మంచ్ శోభా అభివృద్ధిలో మొత్తం 55 మంది కవులు పాల్గొన్నారు. వాట్సాప్ గ్రూప్‌లో 521 మంది గుమిగూడారు. డిజిటల్ సర్టిఫికెట్‌ను సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శైలేష్ వానియా 'శైల్' పంపిణీ చేశారు. కృతజ్ఞతలు తెలుపుతూ భారతదేశం నలుమూలల నుండి వచ్చిన కవులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తొమ్మిది గంటలకు భారత్ మాతా కీ జై అనే శబ్దంతో వీడ్కోలు పలికారు.

# గురువులు మార్గదర్శకులు

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** సమాజంలోని విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చి దిద్దడంలో గురువులు కీలకపాత్ర వహించి మార్గదర్శకులుగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్థానిక లైన్స్ క్లబ్ వద్ద జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా గురువులకు విశిష్ట గుర్తింపు నిచ్చిన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు. సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని వెల్లడించారు.

డైట్ లో శిక్షణ పొంది గ్రూప్స్ లో మంచి ర్యాంక్ సాధించి కలెక్టర్ స్థాయికి చేరుకోవడం, గురువుల మధ్య ఉపాధ్యాయుల దినోత్సవం లో పాలుపంచుకోవడం ఆనందదాయకంగా ఉందన్నారు. జిల్లా విద్యా , వైద్య రంగాలపై ప్రత్యేక శ్రద్ధవహించి బలోపితం చేయాలన్నదే తన అభిలాష అన్నారు.

సమాజానికి గురువు మార్గదర్శకులనీ, ఆ స్థానం ఎప్పటికీ పదిలంగా నిలుస్తుందన్నారు. ప్రస్తుత సాంకేతిక విప్లవ యుగంలో సాంకేతికత చేరువైనందున గురువులు అందిపుచ్చుకుని

విద్యార్థుల్లోని సృజనాత్మకతను, సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసేందుకు దృష్టిపెట్టాలని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుని వృత్తి ఎంతో విలువైనదని అంకితభావంతో భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని సూచించారు. విద్యార్థులను మంచి నడవడిక చూపించి సక్రమ మార్గంలో పయణించడంలో గురువు కృషి విలువకట్టలేమని అన్నారు. అందరికీ ఆది గురువులు ఉపాధ్యాయులని కొనియాడారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యా ప్రమాణాలను బోధించడంతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఎ పి జే అబ్దుల్ కలామ్ వంటి జీవిత చరిత్రను, నూతన ఆలోచనలు, కాలం విలువ, ఆవిష్కరణకు అందించిన స్ఫూర్తిని విద్యార్థులకు అలవరచాలని స్పష్టం చేశారు. బోధనా వృత్తిని ఎంతో పవిత్రంగా భావించి మరింత సమర్ధవంతంగా పనిచేయాలి పేర్కొన్నారు. జిల్లాను విద్యా రంగంలో ప్రథమ స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కంకణం కట్టుకోవాలని పునరుద్ఘటించారు. ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు కలెక్టర్ తెలియజేశారు.కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి మాట్లాడుతూ సృష్టిలో తల్లిదండ్రులు ప్రపంచానికి పరిచయం చేస్తే గురువుగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి , ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు భాధ్యత తీసుకుంటారని అన్నారు.జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధనా వృత్తిని ఎంతో పవిత్రంగా భావించి విద్యార్థుల్లోని స్వీయ ఆలోచనాశక్తిని పెంపొందించి ఉజ్వల



భవిష్యత్తుకు బాటలు వేస్తారన్నారు. జిల్లా సర్వముఖాభివృద్ధే ధ్యేయంగా జిల్లా కలెక్టర్ పనిచేస్తున్నారని అన్నారు. విద్య, క్రీడా రంగాల్లో విద్యార్థులు రాణించేలా ప్రత్యేక శ్రద్ధవహిస్తున్నారని చెప్పారు. జిల్లాలో ఉన్నత చదువులు చదివి అనుభజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందించాలని ఆకాంక్షించారు.

అనంతరం జిల్లా స్థాయి ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికలను కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు.

అంతకుముందు లైన్స్ క్లబ్ లో ఉపాధ్యాయులు ఏర్పాటుచేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, సైన్స్, ఫోటో ఎగ్జిబిషన్ ను కలెక్టర్ తిలకించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోనెల గౌరీశ్వరి, జిల్లా విద్యాశాఖ అధికారి గార పగడాలమ్మ, సహాయ సంచాలకులు ఎమ్. ఇ.రమా జ్యోతి, సహాయ సంచాలకులు పి.సుధాకర రావు, జిల్లా సమన్వయ అధికారి ఎం.సుధాకర్, ఎమ్ ఈ ఓ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## డొక్కా సీతమ్మ వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గం, గురువారం పార్వతీపురం మున్సిపాలిటీ లో కొన్ని స్కూల్స్ లో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి "పవన్ కళ్యాణ్"జన్మదిన సందర్భంగా డొక్కా సీతమ్మ జీవితచరిత్ర పైన వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఆ పోటీలలో విజేతలకు గురువారం పార్వతీపురం జనసేనపార్టీ నాయకులు చందక అనీల్, వంగలపూడి నాని, మనేపల్లి ప్రవీణ్, రెడ్డి నాగరాజు, గుననా నరేష్, భమిడిపాటి చైతన్య, కడగల గణేష్, గేదెల వంశీ మరియు స్కూల్ హెడ్ మాస్టర్స్ చేతులు మీదుగా విజేతలు టీ. టికిత్స, వికె ప్రసన్న కుమారి, ఎం సుప్రియ, ఎం సంతోషి, కె కీర్తి ప్రియ, ఎ ఝాన్సి లకు బహుమతి ప్రదానం చేశారు. అనంతరం స్కూల్ హెడ్ మాస్టర్స్ జి. హేమసుందర్ నాయుడు, శోభ రాణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అని, ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల పిల్లలు మరింత మెరుగు పడతారు అని ఇలాంటి కార్యక్రమాలకు మేము ఎప్పుడు మీకు సహకరిస్తాం అని తెలిపారు. అనంతరం పిల్లలు అందరూ "పవన్ కళ్యాణ్" కి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, జనసేన, తెలుగుదేశం, బిజెపి ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** స్వయం ఉపాధి యూనిట్లను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం కలెక్టర్ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధికి బ్యాంకులు ముఖ్య భూమిక పోషించాలని అందుకుగాను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం తద్వారా స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు సహకరించాలన్నారు. పంట రుణాలు ఎక్కువ మొత్తంలో మంజూరు చేసి రైతులను ఆదుకోవాలని చెప్పారు. బ్యాంక్ బిజినెస్ కరెస్పాండెంట్లు గ్రామాల్లో విస్తృతంగా పనులు చేపట్టాలని తద్వారా గ్రామీణ ప్రాంతంలో బ్యాంక్ సేవలు బాగా అండగలవని అన్నారు. ఉపాధి కల్పన యూనిట్లు ప్రారంభం కావాలని ఆయన ఆదేశించారు. ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. వన్ దన్ వికాస్ కేంద్రాల (వి.డి.వి.కె)ను రిజిస్ట్రేషన్ చేయించాలని ఆయన అన్నారు.

**సి.ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి**

సామాజిక కార్యక్రమాల్లో బ్యాంకులు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జిల్లాలో వివిధ వసతి గృహాల్లో చిన్న సహాయంతో అవసరమగు పనులు పూర్తి చేయవచ్చుని అన్నారు. ఆ పనులు పూర్తి కావడం వలన వసతి గృహంలో విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. ఇందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు.

**జిల్లా కలెక్టర్ 20 ఫ్యాన్లు వితరణ**

వివిధ వసతి గృహాల్లో ఫ్యాన్లు అవసరాన్ని గుర్తించిన జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ స్వయంగా ముందుకు వచ్చి సొంతంగా 20 ఫ్యాన్లు అందిస్తామని ప్రకటించారు. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వితరణ పట్ల సంబంధిత అధికారులు హర్షద్వానాలు చేశారు. జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ ఎస్ మన్మధరావు ముందుకు వచ్చి ఐదు ఫ్యాన్లు వితరణగా అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇందుకు ఆయనను అభినందించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తం చేయాలి**

సైబర్ నేరగాళ్లపై ఖాతాదారులను అప్రమత్తం చేయాలని, అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టరు చెప్పారు. సైబర్ నేరగాళ్ల బ్యాంకులకు సంబంధించిన సమాచారం, ఓటీపీలు అడగటం, లింకులు పంపించడం, బహుమతులు, లాటరీలు వచ్చాయని వివిధ రూపాల్లో నేరాలకు పాల్పడుతుంటారని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగదారులు చెప్పరాదని, ఓపెన్ చేయరాదని సూచించారు. బ్యాంకులు ఎప్పుడు ఓటీపీలు అడగటం, లింకులను షేర్ చేయడం చేయదని తెలుసుకోవాలని చెప్పారు. వీటిపై ఖాతాదారులు అవగాహన పెంచుకొని ఎటువంటి సైబరు మోసాలకు లోను కాకూడదని కోరారు

ఈ సమావేశంలో నాబార్డు జిల్లా అభివృద్ధి మేనేజర్ డి.ఎస్ దినేష్ కుమార్ రెడ్డి, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జె ఎల్ ఎన్ మూర్తి, సహాయ లీడ్ బ్యాంక్ మేనేజర్ ప్రత్యూష, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథ రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, కెవిఐసి డిఓ రవి కుమార్, చేనేత జౌళి శాఖ అధికారి ఎన్ రమణ బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవయే వృద్ధామిత్ర కో ఆర్డినేటర్ కృష్ణమూర్తి జీవిత ఆశయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సేవయే వృద్ధ మిత్ర కో ఆర్డినేటర్, హెడ్ కానిస్టేబుల్ జీవిత ఆశయం గురుపూజోత్సవ దినోత్సవంపురస్కరించుకొని భారత రత్న, మాజీ రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కోఆర్డీనేటర్ కే. కృష్ణమూర్తి( హెచ్ సి 1273).. పార్వతీపురం మన్యం జిల్లా, కొమరాడ మండలం, అర్తాం గ్రామంలోని 50 మంది వృద్ధులు, దివ్యాంగులు , మహిళలుకు దుప్పట్లు(రగ్గుల),స్టీలు గ్లాసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాజుల శ్రీనివాస్ రావు, వైస్ ప్రెసిడెంట్ కాలిశెట్టి శంకర్ రావు, నాయీ బ్రాహ్మణ సేవా సంగం జిల్లా ప్రెసిడెంట్ పట్నాన శంకర్ రావు, సెక్రెటరి కట్టారపు శివ, రెడ్ క్రాస్ సభ్యులు బోటు రామ కృష్ణ, బొండపల్లి వెంకటరమణ, అజ్జాడ పరుశురాం, పట్నాన సింహాచలం, అలజంగి సిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ భూలోకమాంబ అమ్మవారి పండుగ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడలో శ్రీశ్రీశ్రీ భూలోకమాంబ అమ్మవారి పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## భూసారానికి జీవామృతం ఉపయోగంపై శిక్షణా కార్యక్రమం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురంమన్యం జిల్లా పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామంలో ఈరోజు ప్రకృతి వ్యవసాయ సాగుపై,వ్యవసాయానికి అవసరమైన ఇన్పుట్స్ పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సులో ఎన్ఎఫ్ఏ తిరుపతిరావుగారు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సాగులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు గ్రామంలో రైతులందరు పాటించాలని, వాటికి కావాల్సిన ఇన్పుట్స్ ఘన,ద్రవ జీవామృతం మరియు నీమాస్త్రం తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రకృతి వ్యవసాయం వలన నేల సారానికి, ఆరోగ్యకరమైన పంటలకు ఉపయోగపడు తుందని చెప్పారు. అదేవిధంగా గట్లపై ఆదనపు ఆదాయం వచ్చే పంటలు కంది, బంతి, చిక్కుడు, బెండ, మునగ, కరివేపాకు, బొప్పాయి వంటి పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి కర్రి సౌజన్య, ఐసీఆర్పీలు జి.సత్యవతి, శ్రీనివాసరావు, కర్రి సూర్యనారాయణ, బంకపల్లి వెంకటరమణ, చింతాడ జ్యోతి ప్రకృతి రైతులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో నాటుసారాను నియంత్రించాలి

**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో నాటుసారాను నియంత్రించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు కోరారు. గురువారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నాటు సారా ఏరులై పారుతోందని ఆరోపించారు. జిల్లాలోని పట్టణాలతో పాటు మండల కేంద్రాలు, ఆయా గ్రామాల్లో నాటుసారా విచ్చలవిడిగా అమ్మకాలు జరుగుతుందన్నారు. సంబంధిత శాఖ అధికారుల దాడులు తగ్గడంతో నాటు సారా అమ్మకాలు పెరిగాయి అన్నారు. ఒడిశా రాష్ట్రానికి సరిహద్దుగా ఉన్న



ప్రాంతాల నుండి విరివిగా నాటుసారా దిగుమతి అవుతుందన్నారు. ఇటీవల కాలంలో నాటుసారా పై సంబంధిత శాఖాధికారుల దాడులు కానరాలేదన్నారు. విచ్చలవిడిగా నాటుసారా అమ్మకాలు జరుగు తున్నప్పటికీ సంబంధించిన శాఖాధికారులు నాటుసారాను నియంత్రించేందుకు దాడులు నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. నాటుసారాను సేవించడం వలన పలువురు అనారోగ్యానికి గురి కావడంతో పాటు ఆర్థికంగా ఆయా కుటుంబాలు చితికిపోతున్నాయన్నారు. నాటుసారాతో పాటు ఒడిస్సా ప్రాంతం నుండి అక్రమ మద్యం రవాణా కూడా జరుగుతున్నట్లు ఆయన ఆరోపించారు. దీంతోపాటు జిల్లాలో గంజాయి విక్రయాలు జరగకుండా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఆస్తి పన్ను తగ్గింపు, చెత్త పై యూజర్ చార్జీల రద్దుకై మేయర్ కు వినతి పత్రం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో గల ఆస్తులకు సంబంధించి ఆస్తి విలువ ఆధారిత ఆస్తిపన్ను రద్దును, చెత్త పై విధించిన యూజర్ చార్జీలు రద్దును కోరుతూ 10-09-2024 వ తేదీన జరుగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో వాటిని అజెండా అంశాలుగా చేర్చాలని జీవీఎంసీ వైయస్ఆర్సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల సత్య సూర్య శ్రీనివాసరావు వినతిపత్రాన్ని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారికు గురువారం అందించారు.

ఈ సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి మాట్లాడుతూ జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం అజెండాలో ఈ అంశాలను పొందు పరచుటకు చర్యలు చేపడతానని వైయస్సార్సీపి ఫ్లోర్ లీడర్ కు మేయర్ తెలిపారు.

# శ్రీ గౌరీ గ్రంథాలయంలో కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్స్‌పై ఉచిత శిక్షణ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రముఖ సేవా సంస్థ అనుదీప్ ఫౌండేషన్ సహకారంతో శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఈ నెల 10 నుంచి కంప్యూటర్ (ఎంఎస్ఆఫీస్, ఎక్స్ఎల్, టైపింగ్), ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంగ్లీష్, పని ప్రదేశం ప్రవర్తన విషయాలపై ఉచిత శిక్షణ నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ రెండు నెలలు ఉంటుంది. కాగా శిక్షణకు 18 నుంచి 30 సంవత్సరాల వయసున్న యువతీ యువకులు అర్హులని, 60 మందికి మాత్రమే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన చెప్పారు. భవిష్యత్‌లో ఉపాధి అవకాశాల మెరుగుదలకుఈశిక్షణఉపయోగపడు తుందన్నారు. శిక్షణ అనంతరం వీల్కైనంత మేరకు అర్హతలను బట్టి ఉపాధి కల్పించడానికి అనుదీప్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. ఆసక్తి ఉన్న వారు పేర్లను శ్రీ గౌరీ గ్రంథాలయంలో నమోదు చేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ హాజరుతో శిక్షణ ఉంటుందన్నారు. వివరాలకు 9247166511, 7995554318, 9247187355 మొబైల్ నెంబర్లను సంప్రదించాలని గ్రంథాలయ కార్యదర్శి కాంద్రేగుల వెంకటరమణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దేశంలో మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అన్నారు. గురువారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి గురుపూజోత్సవ కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా స్థానిక ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో మంచి సమాజాన్ని నిర్మించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ప్రతి పాఠశాలలో పిల్లలు ఉపాధ్యాయులనే రోల్ మోడల్ గా చూస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి విద్యను అందించడంతోపాటు విద్యార్థులతో సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. పిల్లలకు బోధించే విద్య అర్థమయ్యేలా మనసుకు హత్తుకునేలా నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు చెప్పిన విషయాలకంటే, ఉపాధ్యాయులు ఏమి చెబితే అది నిజమని విద్యార్థులు నమ్ముతారని, కావున విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయులపై ఆధారపడివుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు.

స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ గురుపూజోత్సవ కార్యక్రమం స్వచ్ఛమైన తెలుగు సంస్కృతంలో నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. జిల్లా అధికారులలో సగం పైగా మహిళలే ఉన్నారని, వారికి ఓర్పు, సహనం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో పొందిన అనుభూతి, సంతృప్తి ఇతర ఏ వృత్తులలో పొందలేరని తెలిపారు. నిత్య విద్యార్థి అంటే ఉపాధ్యాయులేనన్నారు. విద్యా ప్రమాణాలలో మార్పు తీసుకురావలసిన ఆవశ్యకత ఉందన్నారు. మట్టిలో నుండి మాణిక్యాలను తయారు చేయగలిగే శక్తి ఉపాధ్యాయ వృత్తికే ఉందన్నారు. ప్రతి పాఠశాలలో సాంస్క్రిట్ ఒక సబ్జెక్టుగా, యోగాను కూడా నేర్పించేలా మన జిల్లా నుండి శ్రీకారం చుట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మమ్మ, డిప్యూటీ విద్యాశాఖ అధికారి పి.అప్పారావు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలన ద్వారా ప్రారంభించి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.చివరగా ఉత్తమ ప్రతిభకనబరిచినముగ్గురుప్రధానోపాధ్యాయులకు, 17 మంది స్కూల్ అసిస్టెంట్లకు, 18 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లకు సర్టిఫికెట్లను, మెమొంటోలను బహుకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ , స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ లను ఘనంగా సత్కరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలో గల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిటిలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ జిల్లాలోలో క్వారీ రీచ్ లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేలాలని విశాఖ జిల్లా క్వారి లారీ యజమానులు సంఘం కార్యదర్శి కర్రి వెంకట రమణ కోరారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో క్వారీ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి లారీలతో ఇసుక ట్రాన్స్పోర్ట్ చేస్తున్నమని గుర్తు చేశారు. అలాగే ఇసుక రవాణా చేస్తూ, పదివేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారు అని తెలిపారు. కానీ గత ఐదు నెలల నుంచి ఇటు శ్రీకాకుళం జిల్లాలో గాని, అటు రాజమండ్రి జిల్లాలో గాని ఇసుక రీచ్ లు అవ్వకపోవడం వల్ల తమ లారీలకు ఫైనాన్స్ కట్టలేక డ్రైవర్లకు జీతాలు ఇవ్వలేక చాలా ఇబ్బంది పడుతున్నాం అని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో నివసిస్తున్న లారీ యజమానులు పడుతున్న ఇబ్బందుల కోసం వారి బాధలను ప్రభుత్వం అర్థం చేసుకుని సమస్య పరిష్కారం చేయాలని కోరారు.

ఇసుక రవాణా మీద గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఆంక్షలు విధించారు అని విచారం వ్యక్తం చేశారు. 2014 నుంచి 2017 వరకు పొదుపు సంఘాల ద్వారా డిఆర్‌డిఏ పర్యవేక్షణలో ఇసుక రవాణా జరిగింది. వినియోగదారులు, లారీ యజమానులు కి సౌలభ్యంగా ఆన్ లైన్ విధానం వుండాలి. వైసిపి ప్రభుత్వం హయాంలో కూడా ఇసుక విధానం వల్ల ఇబ్బందులు పడ్డాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇసుక విధానం క్లిష్టంగా వుంది. పది టన్నుల ఇసుక తో ఒక భవనం కట్టడం కష్టం అన్నారు. సెబ్ అధికారులు లారీలు సీజ్ చేస్తున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. బ్లాక్ మార్కెట్ పెరుగుతోంది అన్నారు. జిల్లా యంత్రాంగం పట్టించుకొనందుకే ఇసుక దూరం నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తుంది అన్నారు. మీడియా సమావేశంలో సంఘం అధ్యక్షుడు మద్దిల వెంకట రమణ, మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇసుక సరఫరా బంగారం అన్న చందంగా ఉంది అన్నారు. ఐదు రకాల పాలసీల వల్ల ఇబ్బందులు పడ్డాం. 2019 నుంచి 2021 కాలంలో కూడా సిఎం జగన్ మోహన్ రెడ్డి చంద్ర బాబు మాదిరి విధానమే అమలు చేశారు అని గుర్తు చేశారు. జే పి కన్స్ట్రక్షన్ కి ఇవ్వడం వల్ల 550 చెల్లించి ఇసుక తీసుకుని, రవాణా తన్నుకు 3,500 ఖర్చు అవుతుంది. జగన్ 1400 అయ్యేది. తన్ను కి వెయ్యి గుట్టు బాటు అయ్యేది. ఉచిత ఇసుక బూటకం అన్నారు. రవాణాలో కూడా ఇబ్బందులు వున్నాయి. శ్రీకాకుళం లో 35 రీచ్ లు పునరుద్ధరించాలని కోరారు. గతంలో మాదిరి వెయ్యికే ఇసుక సరఫరా చేస్తాం. ఇబ్బందులు ప్రభుత్వానికి కూడా తెలుసు అన్నారు. శ్రీ సింహాద్రి లారి ఒనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు (ఆనంద పురం) అధ్యక్షుడు

**బంక శ్రీను మాట్లాడుతూ,**

యజమానులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రాష్ట్రంలో వనరులు ఉన్నా సరే ఇసుక విధానం కష్టతరంగా ఉంది. సిఎం, డిప్యూటీ సిఎం స్పందించాలి అని కోరారు.

విశాఖ పట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పెది రెడ్ల లక్ష్మి నారాయణ, మాట్లాడుతూ, జగన్ హయాంలో గ్రీన్ టాక్స్ ఆంధ్ర ప్రదేశ్ లోనే ఎక్కువగా వుంది. టోల్ గేట్లను పెంచిన కారణంగా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొట్టా సురేష్, కొయ్య శ్రీను, సంయుక్త కార్యదర్శులు శ్రీనివాస రావు, భాస్కర రావు,

విశాఖ పట్నం లారీ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

కార్యదర్శి కె.అర్జున్ రావు, శ్రీ సింహాద్రి లారి ఒనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు (ఆనంద పురం) బంక శ్రీను, కార్యదర్శి కొరాడ శ్రీను, కోశాధి దికారి రెడ్డి శ్రీరాములు మణికంఠ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీ.రాంబాబు, కార్యదర్శి ఎస్. జగ్గా రావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి అవినీతి.. రాజ్య వ్యతిరేక నేరమే : సుప్రీం కోర్టు



**న్యూ ఢిల్లీ:** ప్రభుత్వ ఉద్యోగి చేసే అవినీతిని రాజ్యానికి, సమాజానికి వ్యతిరేకంగా చేసిన నేరంగానే చూడాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

డబ్బులు తీసుకొని ప్రభుత్వ ఉద్యోగాలిస్తామని మోసం చేసిన నిందితులకు సంబంధించిన క్రిమినల్ కేసును సంబంధిత కక్షిదారుల మధ్య రాజీ కుదిరిందన్న కారణంతో మద్రాసు హైకోర్టు కొట్టివేయడాన్ని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం తప్పుపట్టింది.

హైకోర్టు ఉత్తర్వులను పక్కనపెట్టి నిందితులపై క్రిమినల్ ఫిర్యాదును మళ్లీ తెరవాలని ఆదేశించింది.

డబ్బులతో ప్రభుత్వ ఉద్యోగాలను కొనేవారు తిరిగి ఆ మొత్తం సంపాదించడానికి అవినీతికి పాల్పడతారని దీంతో పరోక్షంగా ప్రజలు బాధితులు అవుతారని అందువల్ల ఇలాంటి కేసుల్లో నిందితులను ఉపేక్షించ కూడదని ధర్మాసనం పేర్కొంది.

# టిడిపి ఎమ్మెల్యే నాపై అత్యాచారం చేశారు: మహిళా కార్యకర్త

తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే రాసలీలల బాగోతం బయటపడింది. ఒక మహిళ నాయకురాలితో ప్రైవేటు హోటల్లో ఆయన ఏకంతంగా గడుపుతున్న వీడియోలు వైరల్ గా మారాయి. ఈ వీడియోలను ఆ బాధిత మహిళ విడుదల చేసినట్లు తెలుస్తోంది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన పైన ఒత్తిడి తీసుకొచ్చి తనని లైంగిక దాడి చేసినట్లు బాధితురాలు ఆరోపిస్తోంది. ఏపీలో రాజకీయ ప్రముఖుల నేతల సెక్స్ ల భాగోతాలు సంచలనంగా మారాయి. గతంలో వైసీపీ నేతలు రాస లీలల బాగోతం బట్టబయలు కాగా, తాజాగా టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం వీడియోలు బయటకు వచ్చాయి.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.